నగర ముస్లిం పెద్దల సమావేశం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : స్థానిక యాకూబ్ సాహెబ్ మసీదు యందు గురువారం కడప నగర ముస్లిం పెద్దల సమావేశం జరిగింది. వివిధ రాజకీయ పార్టీ నాయకులు మరియు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారందరూ కలిసి ఈనెల 16వ తారీఖున యాకూబ్ సాహెబ్ మసీదు స్మశాన స్థలం విషయమై మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌తో చర్చించి అప్పుడు జరిగిన అధికారులతో ఒప్పందం ప్రకారం స్మశాన స్థలం రోడ్ల విస్తరణకి ఆక్రమణ విషయం తరువాయి కలెక్టర్‌తో చర్చలు జరిగేంతవరకు ఈ విషయమై ఎటువంటి చర్యలు తీసుకోమని హామీ ఇచ్చి ఉన్నారు. కానీ 18 వ తారీకున ఎమ్మార్వో శివరామిరెడ్డి, కడప నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్లానింగ్ ఆఫీసర్ తమ సిబ్బందితో 11:30 గంటల ప్రాంతంలో మసీదులోకి మసీదు పెద్దల అనుమతి లేకుండా ప్రవేశించి బూట్లు చెప్పులు వేసుకుని స్మశానమంతా కలియతిరిగారు. ఈ విషయమై మత విశ్వాసాలకు వ్యతిరేకంగా బూట్లు పాదరక్షలు ధరించి కలియ తిరగడాన్ని, అనుమతి లేకుండా తిరగటాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ విషయమై కడప నగర డిఎస్పీకి పోలీస్ స్టేషన్ సిఐకి ఫిర్యాదు చేశారు. వారిపై కేసు నమోదు చేయాలని కోరారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఇలాంటి విషయాలు పునరావృతం కాకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అమీర్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నజీర్ అహ్మద్, ఎస్ ఏ సత్తార్, నాసిర్ హుస్సేన్, అహమద్ అలీ ఖాన్, మసీదు ప్రెసిడెంట్ నాసిర్, ఫారూఖ్, వైయస్సార్ సిపి పార్టీ నాయకులు మహబూబ్ బాషా, మాజీ డిప్యూటీ మేయర్ ఆరి పుల్ల, ఆప్ కి ఆవాజ్ నాయకులు మక్బూల్ బాషా, మైనారిటీ రైట్స్ ఫోరం నాయకులు దస్తగిరి, జనసేన నాయకులు గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీపీపీలో ఉపాధి చూపండి-చిన్నదండ్లూరు దత్తతకై వినతి: సర్పంచ్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్టీపీపీ) తాజాగా సుమారు 300 మందిని కాంట్రాక్టు పద్ధతిలో కార్మికులుగా అవకాశం కల్పిస్తున్న నేపథ్యంలో తమ గ్రామ నిరుద్యోగ యువతవకు అవకాశం కల్పించాలని చిన్నదండ్లూరు గ్రామ సర్పంచ్ చింతలపులి రాముడు బహిరంగ లేఖ ద్వారా పరిశ్రమ సీఈ నాగరాజుకు వినతిచేశారు. ఆర్టీపీపీ యాష్ ప్లాంటు సమీపంలో తమ గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్నదండ్లూరు, మేకల బాలాయపల్లె, గోపులాపురం గ్రామాలు ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. ఫ్లయాష్ వాహనాల రాకపోకలతో తమ గ్రామాలు బూడిదతో నిండుకుంటున్నాయని వాపోయారు. గ్రామాలపై ఫ్లయాష్ నిత్యం వెదజల్లబడుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఫలితంగా స్థానికులు చర్మ, శ్వాస, గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నేపథ్యంలో చిన్నదండ్లూరు గ్రామ పంచాయతీని ఆర్టీపీపీ దత్తత గ్రామంగా స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు ఉపాధి చూపాల్సిన బాధ్యత ఆర్టీపీపీ పైనే ఉందని రాముడు ఆ లేఖలో పేర్కొన్నారు. పరిశ్రమ ఏర్పాటుతో సమీప గ్రామాలకు ప్రయోజనం ఉండాలే తప్ప ఇబ్బందులు ఉండకూడదన్నారు. అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కళారంగాన్ని ప్రోత్సహించడం అభినందనీయం: చైర్మన్ గోటూరు చిన్నప్ప

విశాలాంధ్ర- పులివెందుల టౌన్: కళారంగాన్ని ప్రోత్సహించడం అభినందనీయమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్ప కొనియాడారు. మా ఊరి సిన్మా 'సు నిర్మించి, నటించిన పులివెందుల ప్రాంత వాసులను వెండితెరపై చూడడం అద్భుతమైన అనుభూతి అన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్వర్యంలో గురువారం సుజాత థియేటర్ లో సిన్మా నిర్మాత (బుల్ రెడ్డి)హీరో మంజునాథ్ రెడ్డి, పులివెందుల మహేష్,నటులు చంద్రమోహన్ రెడ్డి,పఠాన్, రాఘువేంద్ర రెడ్డి మిగతా నటులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, ఉచిత విద్య ఉపాధ్యాయులు క్రిష్ణారెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా పుష్ప గుచ్చాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిన్నప్ప మాట్లాడుతూ మన ఊళ్ళను,మన వాళ్లను సినిమా తెరపైన చూస్తుంటే చాలా గర్వంగాను గౌరవంగాను ఉందన్నారు. కృష్ణా రెడ్డి మాట్లాడుతూ వర్ధమాన కళాకారులను ప్రోత్సహిస్తున్న నిర్మాత,నటుడు మంజునాథరెడ్డి సేవలను ప్రశంసనీయమన్నారు. రాజు మాట్లాడుతూ సినిమా అంటే ఏ కోస్తా వాళ్ళో అని కాకుండా మనమూ ఉన్నాం అని నిరూపించిన పులివెందుల వాసులు సన్మానానికి సంపూర్ణంగా అర్హులన్నారు. భవిష్యత్తు లో మరెన్నో విజయాలు సాధించి మన ఊరి పేరు ప్రతిష్టలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమం లో నేత్రనిధి టెక్నీషియన్ హరీష్, సభ్యులు రాఘువేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోహినీదేవి అవతారంలో దర్శనమిచ్చిన కన్యకాపరమేశ్వరిదేవి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం నందు నవరాత్రుల్లో భాగంగా 5వ రోజు గురువారం శ్రీశ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి మోహినీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చినట్లు ఒంటిమిట్ట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సోమిశెట్టి మనోహర్‌బాబు తెలిపారు. గురువారం వేకువజామున మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలతో వేదపండితుల ద్వారా పుణ్యహవచనం చేయించారు. అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. సాయంత్రం మోహినిదేవి అవతారం చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు.

ప్రతి కుటుంబానికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని నాగిశెట్టిపల్లె పంచాయతీ పరిధిలోని ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించి ఈ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలనేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయమని నాగిశెట్టిపల్లె సర్పంచ్ వాకమళ్ళ అనంతరెడ్డి మైదుకూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్యం శంకర్ రెడ్డి పేర్కొన్నారు. నాగిశెట్టి పల్లె పంచాయతీ పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సర్పంచ్ మరియు డైరెక్టర్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. అనంతరం వారు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్ల ను రోగులకుపంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఇంటికి వైద్య సేవలు అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ముందుకు పోతున్నారని ప్రతి పంచాయతీలో ప్రతి ఇంటికి వైద్యం ప్రజలకు అందాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర పాలనలో ప్రజలకు అందుబాటులో సచివాలయాలు ఏర్పాటు చేసి అధికారులు గ్రామాలలో ఉండే విధంగా సచివాలయంలోనే ఏఎన్ఎంలు ఒకసారి గ్రామాలలో డాక్టర్లు జరుగుతుందని పంచాయతీ పరిధిలోనే వైఎస్ఆర్ క్లినిక్ హెల్త్ సెంటర్ లో కూడా ఏర్పాటు చేస్తారన్నారు అందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరిగిందన్నారుఅంగన్వాడి కేంద్రాలలో కూడా చిన్నారులకు గర్భవతులకు బాలింతలకు హెల్త్ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టడం ఏఎన్ఎంలో ఆశ కార్యకర్తలు ఎప్పటికప్పుడు వారి సమస్యలు వైద్య అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, నరసింహారెడ్డి అధికారులు బద్వేల్ డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్వో చంద్రహాసరెడ్డి, సుబ్రమణ్యం రావు (ఎమ్మెస్ ఆర్వో) శశిధర్ (ఎండి జనరల్) ప్రభుత్వ వైద్యాధికారి మల్లేష్, అంగన్వాడి సూపర్వైజర్ ప్రత్యూష, ఉప సర్పంచ్ పోతులూరయ్య వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించండి

విశాలాంధ్ర-పీలేరు:-పీలేరు మండలం మదుపులవేముల రైతు భరోసా కేంద్రం పరిధిలోని యం.సీ.పాళ్యం గ్రామంలో వేరుశనగ పంటలో మేలైన యాజమాన్య పద్ధతులను గురించి నిర్వహించిన (జిఏపీ) పొలంబడి క్షేత్ర దినోత్సవానికి జిల్లా వ్యవసాయ అధికారి బి చంద్ర నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో 14 వారాలలో పొలంబడిలో జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయం ద్వారా ఎలా ఆదాయం పొందవచ్చుని తెలిపారు. విత్తనం నుంచి విత్తనం వరకు మనం ఏ సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించుకోవాలో తెలిపారు . యం.సీ.పాళ్యం లో 43 పొలంబడి రైతుల ర వద్ద నుండి అన్నమయ్య ఎఫ్ పీఓ ద్వారా వేరుశనగ కొనుగోలు చేస్తామని ఎఫ్ పీ ఓ ద్వారా గ్యాప్ సర్టిఫికేషన్ రైతులకు మార్కెట్లో వ్యవసాయ ఉత్పత్తులకు అధిక ధర పొందవచ్చు అని తెలిపారు. పంట కోత పద్ధతి ద్వారా పొలంలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం వలన ఎకరాకు 13 బస్తాలు వస్తాయని మరియు రైతు పద్ధతిలో వేయడం ద్వారా 8 బస్తాలు పండాయని అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం డి .డి. ఏ సావిత్రి ఏడీఏలు ఎం.వి శ్రీకాంత్ వ్యవసాయ అధికారులు కే సుచిత్ర ,ఏ షణ్ముగం, పీలేరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వైవి రమణ రావు ,పీలేరు మండల వ్యవసాయ అధికారిణి,ఓ.రమాదేవి, కె .వి .కే కోఆర్డినేటర్ పాండురంగ, సైంటిస్ట్ సోమశేఖర్,ఏ ఈ ఓ లు నజీర్, అల్తాఫ్ ఇంద్ర , జ్యోష్ణ, దాబ్ మెంబర్ బోదేశా ,రైతు భరోసా కేంద్రం సిబ్బంది ఆర్. బి. కె చైర్మన్ మల్లికార్జున, మాజీ గ్రామ సర్పంచ్ సుబ్బానాయుడు మరియు రైతులు హాజరైనారు.

కృష్ణా నదీ జలాలు ,సీమ ప్రాజెక్టులపై ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయండి

సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.యల్. నరసింహులు పిలుపు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:జిల్లా కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ 811 టీఎంసీల కృష్ణా నది జలాలను కేటాయించింది. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కు 512 టీఎంసీలు తెలంగాణకు 299 టీఎంసీలను కేటాయించడం జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణ నీటి వివాదం సృష్టించి రానున్న తెలంగాణ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మోదీ సర్కార్ పావులు కదుపుతున్నది. అందుకు అనుగుణంగా కృష్ణా జలాల పునః పంపిణీ పై కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. బ్రిజేష్ కుమార్ అవార్డును ఇంతవరకు నోటిపై చేయని పరిస్థితుల్లో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల మధ్య జలాల పంపిణీ బాధ్యతను మళ్ళీ అదే ట్రిబ్యునల్ కు కేంద్రం కట్టబెట్టడం గమనార్హం. నాలుగు రాష్ట్రాల కలిపి కొత్త ట్రిబ్యులను ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆంధ్ర తెలంగాణకు మాత్రమే కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటును పరిమితం చేయటం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కొత్రే. ఇదే అమలయితే తెలంగాణలో అనుమతి లేకుండా చేపట్టిన ప్రాజెక్ట్ అన్ని సక్రమమైపోతాయి. ఆంధ్రప్రదేశ్ కు తీవ్ర అన్యాయం జరుగుతుంది నాగార్జునసాగర్ ఆయకట్టుకు నీరందే పరిస్థితి ఉండదు ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాలకు నీరు అందక తీరని నష్టం వాటిల్లుతుంది. ఇది కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు చేస్తున్న మరో ద్రోహం ఈ అంశంపై జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి. ఈ పరిస్థితుల్లో కేంద్రం కుట్రలను తిప్పికొట్టేందుకు రాష్ట్ర ప్రజలంతా రాజకీయాలకతీతంగా ఐక్యంగా గళమెత్తాల్సిన తరుణమిది అని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాయచోటి ఏరియా కార్యదర్శి సిద్దిగాళ్లశ్రీను ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కా" సుధీర్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత

ఆర్.బి.కె ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రవి రెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని కమలాపురం శాసనసభ్యులు పోచమ రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మైనారిటీ కాలనీలో 22 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని డిసిసిబి చైర్మన్ తిరుపాల్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి రైతులు పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆయా గ్రామాలలోనే లభించే విధంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రాలలో ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పరికరాలు కూడా లభించే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. పంట విత్తనం నుండి కోత దశ వరకు ఎప్పటికప్పుడు రైతులకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు రైతు భరోసా కేంద్రాలలో సిబ్బందిని కూడా నియమించడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరుగుతుందని దళారులను నమ్మవద్దని వారు చెప్పారు. రైతులు రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అంతకు ముందు 21 లక్షల రూపాయలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి, పి ఆర్ డి ఈ మురళి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జి ఎస్ భాస్కర్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు ఎర్ర సాని మోహన్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామ్మూర్తి, నేతలు దిలీప్ రెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, గణేష్ రెడ్డి, మైనార్టీ నాయకుల అబ్దుల్ రబ్, అన్వర్, వారిష్, బీసీ నాయకులు నిత్య పూజయ్య, చంద్ర యాదవ్, యువ నాయకులు పీసీ కేశవరెడ్డి, ఎంపీటీసీ నాగిరెడ్డి, సొంటం నారాయణరెడ్డి, డీసీఎంఎస్ ప్రతాపరెడ్డి, సుదర్శన్ రెడ్డి, సాయి పవన్ కుమార్ రెడ్డి (పండు భాయ్) వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నమయ్య డ్యాం వరద భాదితులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోర వైఫల్యం

రీజనల్ కో ఆర్డినేటర్ కుప్పాల జ్యోతి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అన్నమయ్య డ్యాం తెగిపోయి నిరాశ్రయులైన వరద బాధితులను ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని జనసేనపార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ కుప్పాల జ్యోతి ఆగ్రహం వ్యక్తం చేసింది.గురువారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నమయ్య డ్యాం వలన నిరాశ్రయులైన వారికి 3 నెలల్లోనే పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామన్న వైసిపి హామీ ఏమైందని విమర్శించారు.పరదాల కింద తలదాచుకుంటున్న వారికి విముక్తి ఎప్పుడని సూటిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అసలు ఈ ప్రభుత్వానికి మానవత్వం ఉందా అని నిలదీశారు.అన్నమయ్య డ్యాం నిరాశ్రయుల గోడు ముఖ్యమంత్రి కి తప్పక తగులుతుందని శాపం పెట్టారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే ప్రజల పరిస్థితి ఇలా ఉంటే ఇక రాష్ట్రంలోని ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు.ఆరాచక ప్రభుత్వానికి అంతిమ ఘడియలు దగ్గర పడ్డాయని విమర్శించారు.2024 లో వైసిపి కి ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పి గద్దె దింపి పవన్ కళ్యాణ్ కు అధికారం కట్టబెట్టడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు.జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ ఈనెల 30 న సోమవారం ఉదయం అన్నమయ్య డ్యాం నిరాశ్రయులకు అండగా నిలబడి అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టే ఎన్నాళ్ళు ఎన్నేళ్ళు ఈ కన్నీళ్లు అనే రిలేనిరాహార దీక్షను విజయవంతం చేయాలని జనసేన పార్టీ సైనికులకు పిలుపునిచ్చారు.అన్నమయ్య డ్యాం నిరాశ్రయులకు న్యాయం జరిగే వరకూ మా ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సరికొత్త ఆధునిక హంగులతో బజాజ్ చేతక్ ఎలక్ట్రికల్ బైక్ షోరూం ప్రారంభం

డిప్యూటీ సీఎం అంజాద్ భాష, మేయర్ సురేష్ బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సరికొత్త, ఆధునిక హంగులతో అందరినీ ఆకట్టుకునే విధంగా ప్రత్యేకించి వృద్ధులకు, మహిళలకు రివర్స్ బటన్ సౌకర్యంతో బజాజ్ చేతక్ ఎలక్ట్రిక్ వాహనం అందుబాటులోకి వచ్చింది. వాహన శ్రేణి అమ్మకాలలో తమకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి వాహనదారులకు నాణ్యమైన సేవల ద్వారా మార్కెట్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకొని ప్రజల ఆదరాభిమానాలతో ముందుకు సాగుతున్న హరూన్ బజాజ్ ఆధ్వర్యంలో నగరంలోని శంకరాపురంలో స్టేట్బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన బజాజ్ చేతక్ ఎలక్ట్రిక్ వాహన షోరూమ్ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజద్బాషా, నగర మేయర్ సురేష్ బాబులు గురువారం లాంఛనంగాప్రారంభించారు. పెద్దసంఖ్యలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అభిమానులు, ఈప్రారంభోత్సవకార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం కనులపండువగా వైభవంగా జరిగింది. తొలుత షోరూమ్లను ఉపముఖ్యమంత్రి అంజద్ బాషా, నగర మేయర్ సురేష్ బాబులు ప్రారంభిం చారు. వర్క్ షాపును డిప్యూటీ మేయర్ ముంతాజాగం ప్రారంభించగా, స్పేర్పార్ట్స్ విభాగాన్ని డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా బజాజ్ చేతక్ ఎలక్ట్రిక్ వాహనాలను కస్టమర్లకు ఉపముఖ్య మంత్రి, మేయర్లు తాళాలు అందజేసి డెలివరీ చేశారు. అనంతరంఉపముఖ్యమంత్రి ఎస్ బి అంజద్బాషా మాట్లాడుతూ కడప నగరంలో బజాజ్ చేతక్ వాహన షోరూమ్‌ను ప్రారంభించుకోవడం శు భపరిణామమన్నారు. భారతదేశంలో బజాజ్ ఆటోలిమిటెడ్ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి వాహన శ్రేణిలో అత్యుత్తమ ఆధునిక హంగులతో ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నదన్నారు. బజాజ్ కంపెనీ ఆధర్యంలో బజాజ్ చేతక్ ఎలక్ట్రిక్వాహనం అనేక ఫీచర్లతో ప్రజలను ఆకట్టుకుంటోందన్నారు. ప్రత్యేకమైన ఫీచర్స్ కలిగివుండి మహిళలకు, వృద్ధులకు అత్యంత సౌకర్యంగా రివర్స్ బటన్ కలిగి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ షోరూము సందర్శించి వాహనాలను కొనుగోలు చేయాలన్నారు. వాహన రంగంలో ఎస్బి అర్షద్బాషా, ఎస్బి అహ్మద్బాషా, ఎసిబి అసిఫ్బాషా సోదరులు మరిన్నీ విజయాలను సాధించి ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని ఆకాంక్షించారు. షోరూమ్ ఎం.డి. ఎసిబి. అహ్మదాబాషాషోరూమ్ ను సందర్శించి వాహనాలను కొనుగోలు చేయాలన్నారు. వాహన రంగంలో ఎస్బి అహ్మద్బాషా, ఎస్బి అనిష్ బాషా సోదరులు మరిన్నీ విజయాలను సాధించి ప్రజలకు నాణ్యమైనసేవలను అందించాలని ఆకాంక్షించారు. షోరూమ్ ఎం.డి. ఎస్బి. అహ్మదాబాషా మాట్లాడుతూ ఈ బజాజ్ చేతక్ వాహనం అనేక ఫీచర్స్ను కలిగి ఉందన్నారు. రోడ్ గ్రిప్, వీల్బేస్, ఎస్ఇడి ల్యాంప్,మెటాలిక్ బాడీ, ఈ వాహనం ప్రత్యేకత అన్నారు. బ్లాక్, లైట్ గోల్డ్, బ్లూ కలర్ లో వాహనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మూడున్నర గంటల్లో చార్జ్ చేస్తే 70 కి.మీ స్పీడ్తో 90 కి.మీ మైలేజీ వస్తోందన్నారు. దసరా సందర్భంగా రూ.20 వేలు డిస్కౌంట్ అందిస్తున్నామన్నారు. కాగా ప్రారంభోత్సవంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న కార్పోరేటర్లు, వైకాపా నాయకులు, నగర ప్రముఖులు అందరిని ఘనంగా సత్కరించారు.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో

నేషనల్ లెవెల్ టెక్ ఫెస్ట్ సాయి నైపుణ్య -2కె23 నిర్వహణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు నేషనల్ లెవెల్ టెక్నికల్ ఫెస్ట్ సాయి నైపుణ్య- 2కె23 నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు .ఈ సదస్సుకు ఉమ్మడి కడప చిత్తూరు జిల్లాల వివిధ ఇంజనీరింగ్ కళాశాల నుండి120 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదవాలని మరియు వివిధ కళాశాలలు నిర్వహించే సదస్సులలో పాల్గొనాలని చెప్పారు. టెక్నికల్ సదస్సు నందు పాల్గొనడం వలన వివిధ టెక్నికల్ అంశాలను ఒకేచోట ప్రదర్శించి, చర్చించడం వలన అనేక అంశాలపై అవగాహన కలుగుతుందని, ఆత్మన్యూనతాభావం తొలగి ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగు పరచుకోవడం జరుగుతుందని వివరించారు .ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్యను అభ్యసించి సేవాగుణం అలవర్చు కోవాలని సమాజాభివృద్ధికి తన వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కళాశాల విద్యార్థిని విద్యార్థులు సాఫ్ట్వేర్ రంగంలో ,ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో , అఖిల భారత సర్వీసులు, బ్యాంకింగ్ సంస్థల యందు, వ్యాపార రంగాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని గుర్తుచేశారు. ప్రతి సంవత్సరం అర్హులైన విద్యార్థిని విద్యార్థు లకు ప్రముఖ బహుళజాతి సంస్థల యందు వందశాతం ఉద్యోగ అవకా శాలు కల్పిస్తున్నామని వివరించారు. గత 22 సంవత్సరాలనుండి రాయలసీమ రీజియన్లో సాంకేతిక విద్యలో ఎన్నో గోల్డ్ మెడల్స్ మరియు ప్రతిభ అవార్డులను సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుందని తెలియజేశారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ మాట్లాడుతూ ఇటువంటి టెక్నికల్ ఫెస్ట్ నందు పాల్గొనడం వలన భావ ప్రకటన స్వేచ్ఛ పెంపొందించుకుని వివిధ అంశాలపై అవగాహన పెంచుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ పై పట్టు సాధించగలరని తెలిపారు ఈ సింపోసియం నందు పోటీపడి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు వివిధ విభాగాలలో ,ప్రశంసాపత్రాలు, మరియు జ్ఞాపికలను బహూకరిం చారు ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మై ఫోర్స్ మహేష్

విశాలాంధ్ర-మదనపల్లి : చిత్తూరు జిల్లా ఉమ్మడి జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్ జనసేన పార్టీ రాష్ట్ర కార్యవర్గం నూతన ఎన్నికల హలో జనసేన పార్టీ మదనపల్లి నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మై ఫోర్స్ మహేష్ ను జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నియమించిన విషయం విధితమే. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ గారు మై ఫోర్స్ మహేష్ ను ఘనంగా దుస్సాలో పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆకుపటి సుభాషిని మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిరూపం ముందు నుంచి పవన్ కళ్యాణ్ గారి ఆశయాన్ని ప్రజలకు తెలుసుకున్న మహేష్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పదవి రావడంతో జనసేన పార్టీ కోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి ఆనందాన్ని సంతోషాన్ని ఇవ్వడంతోపాటు మరో సంచినట్టు అవుతుందని తెలియజేశారు చిత్తూరు జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్ అమర్ నారాయణ మాట్లాడుతూ మై ఫోర్స్ మహేష్ తో పాటు జనసేన పార్టీలో ముందు నుంచి కష్టపడి పని చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

నిరుపేద కుటుంబాలకు అండగా జగన్

విశాలాంధ్ర - లింగాల : రాష్ట్రంలో నిరుపేద కుటుం బాలకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం పాటుపడుతున్నారని ఎంపిపి రమాదేవి పేర్కొన్నారు. లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మల్లికార్జున్, తహసీల్దార్ లక్ష్మి నారాయణ, ఎంపిడిఓ సురేంద్రనాథ్, వైసిపి నాయకులు బాబురెడ్డి, వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విజయశంకరస్వామి ఆధ్వర్యంలో శ్రీరామ నామ సంకీర్తనలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట శ్రీ కోదండరాముని సన్నిధిలో తిరుపతి అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి విజయ శంకరస్వామి ఆధ్వర్యంలో గురువారం అఖండ శ్రీ రామ నామ సంకీర్తనలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ శంకర స్వామి మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రం ఒంటిమిట్ట కోదండ రామాలయం వద్ద గురువారం 8 గంటల నుంచి శుక్రవారం ఉదయం 8 గంటల వరకు అఖండ సంకీర్తనలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

బిజెపితోనే దేశాభివృద్ధి

అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్

తోట ధీరజ్ ఆధ్వర్యంలో బిజెపిలో 200 మంది చేరిక

విశాలాంధ్ర -రాజంపేట: బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యమని బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ అన్నారు. గురువారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ఆధ్వర్యంలో జిల్లా బిజెపి ఇన్చార్జ్ మరియు రాష్ట్ర నాయకులు చంద్రమౌళి సమక్షంలో రాజంపేట మండలం తాళ్లపాక గ్రామం నుండి ప్రముఖ యువ న్యాయవాది సామాన్యుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే తోట ధీరజ్ కుమార్ ఆధ్వర్యంలో 200 మంది గ్రామ ప్రజలు భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరిని సగవరవంగా జిల్లా పార్టీ అధ్యక్షులు సాయి లోకేష్, జిల్లా ఇన్చార్జ్ చంద్రమౌళి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ఇతర నాయకులు ఆహ్వానించారు. జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నూతనంగా చేరిన వారితో కార్యాలయం సందడిగా మారింది. ఈ కార్యక్రమానికి ముందుగా ఉదయం 9 గంటల నుండి తాళ్లపాక గ్రామం నుండి తోట ధీరజ్ కుమార్ మరియు బిజెపి సీనియర్ నాయకులు ఎర్రం రాజు సురేష్ రాజు నాయకత్వంలో కార్లు మరియు మోటార్ బైక్ ర్యాలీ రాజంపేట ఆర్ అండ్ బి బంగ్లా వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ అన్నమయ్య జన్మస్థలం వేదికగా భారతీయ జనతా పార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు అంకురార్పణ జరిగిందన్నారు. బిజెపి మూల సిద్ధాంతాలైన ఏకాత్మత మానవతావాదం అంత్యోదయ సిద్ధాంతం ఆధారంగా ప్రజా రంజక పాలన సాగిస్తున్న మరియు అంతర్జాతీయంగా భారతదేశాన్ని అత్యంత బలీయమైన శక్తిగా తీర్చిదిద్దుతున్న ప్రపంచ నాయకులు నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అనేక దీర్ఘకాలిక సమస్యలు దేశంలో పరిష్కారమయ్యాయని అన్నారు. కరోనా విపత్తు నుండి దేశ ప్రజల లో భరోసా నింపే విధంగా చేపట్టిన చర్యలు 370 అధికరణం రద్దు ట్రిపుల్ తలాక్ మరియు ఆత్మ నిర్భర్ భారత్ నినాదంతో దేశంలోని అన్ని వర్గాల వారికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అత్యంత నిజాయితీగా పారదర్శకంగా పాలన చేస్తున్న నరేంద్ర మోడీ పరిపాలనకు ఆకర్షితులై నేడు యువ న్యాయవాది తోటా ధీరజ్ కుమార్ నాయకత్వంలో భారీ ఎత్తున చేరిన చేరికలతో భారతీయ జనతా పార్టీ ఇతర పార్టీలకు సవాల్ విసురుతోందని భారతీయ జనతా పార్టీ మాత్రమే రాష్ట్రంలో ఏకైక ప్రత్యామ్నాయంగా ఉందని ప్రజలు మరీ ముఖ్యంగా యువకులు, విద్యావంతులు మహిళలు భావిస్తున్నారని ముమ్మందు రాజంపేట పార్లమెంట్ జిల్లాలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఈ జనతా పార్టీని ప్రభల శక్తిగా తీర్చిదిద్దేందుకు బహుముఖ ప్రణాళికతో ముందుకు వెళ్ళనున్నామని జిల్లా ఇంచార్జ్ చంద్రమౌళి అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గానికి అదేవిధంగా పార్లమెంట్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నామని ఇతర పార్టీలకు ఆ దిశగా ఎటువంటి ఆలోచన లేకపోవడం దురదృష్టకరమన్నారు నేటి యువకులు రేపటి తరం నాయకులు కాబట్టి వారిని ప్రోత్సహించే విధానంలో భాగంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు అన్నారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ రామ్ జగదీశ్ స్వామి జిల్లా ప్రధాన కార్యదర్శులు, కృష్ణ యాదవ్ ,ప్రశాంత్, ఆనంద గజపతి రాజు, ఆకుల కృష్ణమూర్తి, తదితరులు పార్టీలో నూతనంగా చేరిన ధీరజ్ బృందాన్ని ప్రశంసించారు.సందర్భంగా నూతనంగా పార్టీలోకి చేరిన న్యాయవాది తోట ధీరజ్ మాట్లాడుతూ పార్టీ విత్ డిఫరెంట్ అని నమ్మి నేను ఈనాడు భారతీయ జనతా పార్టీలో చేరడానికి తను తను తనమిత్రబృందంతో కలిసి పార్టీ పెద్దలు పెద్దల సలహా సూచనలతో అందరినీ సమన్వయం చేసుకొని ముందుకు సాగాలన్న ఆకాంక్షతో పార్టీలో నేను నా మిత్రబృందంతో కలిసి చేరాలని నిర్ణయించుకున్నాను అని తన ప్రసంగంలో పేర్కొన్నారు, జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, మరియు జిల్లా ఇన్చార్జ్ చంద్రమౌళి భరోసా ఇచ్చి ముందుకు నడిపించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో తాళ్లపాక గ్రామం మరియు ఇతర ప్రాంతాల నుండి చేరిన వారిలో మల్లికార్జున్ రాజు, లక్ష్మీపతి, తిరుపతి రాజు, చందు, వెంకీ, తులసి చేరారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

మగ్బుల్ బాషా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలి: అంజాద్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అనారోగ్యంతో బాధపడుతున్న స్థానిక 38 వ డివిజన్ కార్పొరేటర్ మగ్బుల్ బాషాను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా పరామర్శించారు. స్థానిక అరుణాచలం ఆసుపత్రి నందు అనారోగ్యంతో బాధపడుతున్న 38 వ డివిజన్ కార్పొరేటర్ మగ్బుల్ భాషను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా అరుణాచలం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. మగ్బుల్ భాష తాను కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నానని ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా కు తెలుపగా ఆయన స్పందిస్తూ అక్కడి డాక్టర్లతో త్వరతగతిన సంపూర్ణ ఆరోగ్యం తో కోలుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే, మగ్బుల్ బాషా కుటుంబ సభ్యులకు, మనోధైర్యం, నైతిక మద్దతుతో పాటు.. ఎలాంటి అవసరం వచ్చినా తాను అందుబాటులో ఉంటానని.. భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక కార్పొరేటర్స్ అజ్మతుళ్ళ ఖాన్, బసవరాజు, నగర అధ్యక్షులు నరపురెడ్డి సుబ్బారెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డ్ వైస్ ప్రెసిడెంట్ రిజ్వాన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చిన్నదండ్లూరులో 'సురక్ష' వైద్యశిబిరం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండలంలోని చిన్నదండ్లూరు గ్రామ సచివాలయం పరిధిలో గురువారం ఎంపీడీఓ రంతుల్లయ్య పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటైంది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటసుబ్బారెడ్డి, మండల ప్రత్యేక అధికారి వీరబ్రహ్మం, మండల పరిషత్ కార్యాలయ ఏఓ త్రిమూర్తి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ విష్ణు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొనగా శిబిరంలో ప్రత్యేక వైద్యులు కిశోర్, వినయ్‌తో పాటు చిలమకూరు పీహెచ్‌సీ డాక్టర్ సాయిచరిత, ఎర్రగుంట్ల పీహెచ్‌సీ డాక్టర్ పద్మావతి పాల్గొని వైద్య సేవలందించారు. ఈ అవకాశాన్ని చిన్నదండ్లూరుతో పాటు గ్రామ పంచాయతీ పరిధిలోని మేకల బాలాయపల్లె, గోపులాపురం గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు.

ప్రత్యేక రాష్ట్రం అంశం ఢిల్లీలోనే తేల్చుకుంటా: డాక్టర్ కుంచం

విశాలాంధ్ర- పులివెందుల: రాయలసీమ ప్రత్యేక రాష్ట్ర అంశం ఇక ఢిల్లీలోనే తేల్చుకుంటానని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు కొంచెం వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల తరబడి రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం కోసం తాను అలుపెరుగని పోరు సాగిస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి జగన్ కు కూడా ప్రత్యేక రాష్ట్రం వల్ల కలిగే ప్రయోజనాలను, అభివృద్ధి చెందే మార్గాలను కూలంకశంగా వివరించానని, ఆ మేరకు ముఖ్యమంత్రి తో పాటు ప్రధాని నరేంద్ర మోడీకి అనేకమార్లు లేఖలు కూడా రాశాను అన్నారు. వారి నుంచి స్పందన రాకపోవడం రాయలసీమ వాసుల దురదృష్టకరమన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయితే మూడు రాజధానులతో పనేమీ ఉంటుందని ప్రశ్నించారు. ఇక ప్రత్యేక రాష్ట్రం గురించి ఓపిక పట్టే సమయం లేదన్నారు. హస్తిన వెళ్లి అక్కడి పెద్దలతోనే తాడోపేడో తేల్చుకుంటానన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికైనా వెనుకాడనన్నారు. రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం కోసం సహకరించని ఎంతటి నాయకుడైనా, నాయకులైనా చరిత్ర హీనులుగా మిగిలిపోతారన్నారు. అతి త్వరలో ప్రత్యేక రాష్ట్రం విషయమై తాను ఢిల్లీ వెళ్తున్నట్లు చెప్పారు. చావు రేవో తేలే వరకు అక్కడే ఉండి పోరాటం సాగిస్తానన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పునరాలోచించుకొని వచ్చే పార్లమెంటు ఎన్నికల లోపు ప్రత్యేక రాయలసీమ రాష్ట్రమా లేక కేంద్ర పాలిత ప్రాంతమా ఏదో ఒకటి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

కలెక్టర్ సారూ!

ఆలోచించండి తగిన చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రయివేట్ భవనం బాడుగ నెలకు లక్ష రూపాయలు. ఇది నగరానికి ఐదు కిలోమీటర్ల దూరంలో బుద్ధ టౌన్షిప్‌కు ఒక మూలన ఉంది. ఇది కేవలం ప్రయివేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు ఇంత దూరం తీసుకొచ్చినట్లు అర్థమవుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ నజీర్ అహ్మద్ అనుమానం వ్యక్తం చేశారు. ఇక్కడ రిజిస్ట్రేషన్ కొరకు వచ్చే ప్రజలకు ఎటువంటి సౌకర్యాలు లేవు. ఆటో దొరకడం కూడా కష్టమే. కనీసం టీ స్టాల్ కూడా లేదు. ప్రజలు ఆస్తుల కొనుగోలు అమ్మకాల కొరకు లక్షల్లో, కోట్లలో నగదు తీసుకొని వస్తుంటారు. జన సంచారం తక్కువగా ఉంటుంది. సెక్యూరిటీ లేని ప్రదేశం ఎవరైనా దౌర్జన్యం చేసి నగదు అపహరించే ప్రమాదం మెండుగా ఉందన్నారు. నగరంలో ఎన్నో ఖాళీ భవనాలు ఉన్నాయి. అందులో ప్రభుత్వ భవనాలు కూడా ఖాళీగా ఉన్నాయి. ఉదాహరణకు ఫోటోలోని భవనం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఖాళీగా ఉంది. అందులోపై రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని మార్చవచ్చు లేదా నగరంలో ప్రభుత్వ ఖాళి స్థలాలు చాలా ఉన్నాయి అందులో కొత్త భవనాన్ని నిర్మించవచ్చు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టి సారించి విచారణ జరిపి ప్రజలకు సౌకర్యం, రక్షణ, ప్రభుత్వానికి బాడుగా రు.లక్షను ఆదా చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమే

క్రీడలలో రాణించిన విజేతలను అభినందించిన డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప : అక్టోబర్ 16 , 17 వ తేదీలలో గుంటూరు జిల్లా పేరిచర్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగినటువంటి 4వ రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ మరియు కబడ్డీ పోటీలలో ఉమ్మడి కడప జిల్లా బాల,బాలికలు పాల్గొనడం జరిగింది. ఈ పోటీలలో కడప జిల్లా బాలికల జట్టు (అట్లూరు కస్తూరిబా గాంధీ విద్యాలయం) మరియు సిద్ధవటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం కైవసం చేసుకోవడం జరిగింది. జట్టులోని విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులను, వైయస్సార్ జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి, విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ఎంతగానో దోహద పడతాయని చదువు తో పాటు క్రీడలు కూడా ముఖ్యమే అని క్రీడలు ద్వారా సున్నితమయిన మనస్తత్వాన్ని విడనాడి దృఢమైన ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి మన జిల్లా కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు చల్లా విశ్వనాథ రెడ్డి, జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి విజయలక్ష్మి, కొండా దశరథరామిరెడ్డి, రజనీకాంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వై సుబ్బయ్య, ప్రిన్సిపల్ ఫణి శ్రీ మరియు పి ఈ టి ప్రమీల, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించడం జరిగింది.

కాపులు వైసిపి వైపే ఉన్నారనడం అవాస్తవం

విశాలాంధ్ర- వేంపల్లి: బలిజ కాపులందరూ వైసిపి వైపే ఉన్నారని ఆ పార్టీ నాయకులు చెప్పడం అవాస్తవమని టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర పేర్కొన్నారు.. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి సందర్భంగా టిడిపి ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం గంగమ్మతల్లి దేవర గురించి మాట్లాడారు. ఆంజనేయ స్వామి ఆలయం నుంచి అమ్మవారిని ఊరేగింపుగా వస్తారు.. ఈ విషయంపై రవీంద్రనాథ్ రెడ్డి అక్కడ ఉన్న అడ్డుకట్టను చూసి, అడ్డుకట్ట ఉండడం తప్పు దీనిని వెంటనే తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారన్నారు. దీనిపై బలిజ సోదరులందరూ స్పందించారని తెలిపారు. అలాగే వైఎస్ కుటుంబంతోనే బలిజలకు మేలు జరిగిందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వేంపల్లె పట్టణంలో దాదాపు 30 శాతం మేర బలిజ కుటుంబీకులు ఉన్నారు. వీరిలో దాదాపు నిరుపేద కుటుంబాలే ఉన్నారన్నారు. ఇక్కడ అన్ని వర్గాల వారికి ఆయా కమ్యూనిటీ కళ్యాణ మండపాలు ఉండగా, బలిజ కమ్యూనిటీకి సంబంధించి కళ్యాణ మండపం లేకపోవడం దురదృష్టకరమన్నారు. పేద బలిజ కుటుంబీకులు గవిమల్లేశ్వరస్వామి ఆలయం లేక గండిక్షేత్రంలో గానీ వివాహాలు చేసుకోవాల్సి వస్తోందన్నారు. నిజంగా వైఎస్ కుటుంబానికి బలిజల్లోపై ప్రేమ ఉంటే వేంపల్లెలో బలిజ కమ్యూనిటీ కళ్యాణ మండపం ఏర్పాటు చేసేలా డిమాండ్ చేయాలని ఆయన కోరారు. అలాగే టిడిపి ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డిపై బురద చల్లే రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు.

మాంసం దుకాణాలను తొలగించండి

జాతీయ రహదారిపై రాస్తారోకో

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండల కేంద్రమైన ఒంటిమిట్ట పుణ్యక్షేత్రంలో మాంస దుకాణాలు తొలగించి క్షేత్ర పవిత్రత కాపాడడం కోసం రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. మీడియా సమావేశంలో హిందూ చైతన్య సమితి సభ్యులు మాట్లాడుతూ గత రెండు వారాల కిందట ఒంటిమిట్ట పుణ్యక్షేత్రంలో మాంస దుకాణాలు తొలగించాలని అధికారులకు వినతి పత్రం సమర్పించిన స్పందించలేదని హిందూ మనోభావాలు అనుగుణంగా పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్టలో మాంసం దుకాణాలు తొలగించాలని అన్నారు.

జగనన్న సురక్షకు విశేష స్పందన

: ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : రాష్ట్రంలో చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని అమలాపురం శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక భారతి పాఠశాల యందు అధికారులు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడంతో పాటు ఇంటి వద్దనే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని ముఖ్యమంత్రి లక్ష్యమని ఆయన చెప్పారు. ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు విచ్చేస్తుందని ఆయన అన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్య నిపుణులు రావడం జరిగిందని అన్ని రకాల వ్యాధులకు చికిత్స అందివ్వటం, మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులకు సిఫారసు చేయడం జరుగుతుందన్నారు. వైయస్సార్ కంటి వెలుగు ద్వారా కంటి అద్దాలు అందివ్వడం జరుగుతుందన్నారు. అనంతరం రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు పంపిణీ చేశారు. ఐసిడిఎస్ వారు ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాళ్లను ఆయన పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. అనంతరం రోగులకు వైద్యులు అందిస్తున్న చికిత్సలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి, దిలీప్ రెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, పీసీ కేశవరెడ్డి, కళ్యాణ్, సుదర్శన్ రెడ్డి, తుంగ చంద్రశేఖర్ యాదవ్, నారాయణరెడ్డి, టిఎన్ చంద్రారెడ్డి, మహేష్ రెడ్డి. నిత్య పూజయా డాక్టర్ చెన్నారెడ్డి తాసిల్దార్ పఠాన్ అలీ ఖాన్ ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ ఏపిఎం గంగాధర్ సచివాలయ సిబ్బంది అంగన్వాడి ఆశ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన దేవి నవరాత్రులు మహోత్సవాలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో వైభవంగా దేవి నవరాత్రులు మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతిరోజు సుప్రభాత సేవలు అభిషేకాలు వివిధ కార్యక్రమాలతో సమర్ధవంతమైన రాత్రికి ప్రత్యేకంగా అఖండ స్థాపము కార్యక్రమాలను నిర్ణయిస్తున్నారు ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆలయ మేనేజర్, ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో నిర్ణయిస్తున్నారు ప్రతిరోజు కార్యక్రమంలో దిగవంత మఠాధిపతులు కుమారులు ప్రత్యేకంగా పూజల్లో పాల్గొంటూ ఉత్సవాలు విజయవంతంగా కొనసాగే విధంగా చూస్తున్నారు అదేవిధంగా జగన్మాత ఈశ్వరిదేవి ఆలయంలో కూడా ప్రతిరోజు సుప్రభాత సేవలు అభిషేకాలు అమ్మవారికి ప్రత్యేక పూజలు వివిధ రకాల అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు ఆలయ పర్యవేక్షణ అధికారి ఆలయ మఠాధిపతులు వీర శివకుమార్ స్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కూడా ప్రతిరోజు వివిధ రకాల అలంకరణ పూజలు అభిషేకాలు గ్రామ సంకీర్తన కార్యక్రమాలతోపాటు వాళ్ళ సాంస్కృతి కార్యక్రమాలు కూడా ప్రత్యేకంగ అమ్మవారి శాల కమిటీ ఆధ్వర్యంలో నిర్ణయించారు గంగిరెడ్డి పల్లె త్రిముఖ దుర్గాదేవి ఆలయంలో కూడా ప్రతిరోజు ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమార్చనలు వివిధ రకాల అలంకరణ పూజలు ఏర్పాట్లు ప్రత్యేకంగా ఆలయ నిర్వాహకులు ఆధ్వర్యంలో నిర్ణయిస్తున్నారు.

ఆక్రందన దీక్షలను విజయవంతం చేయండి: ఎస్టీయు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిల చెల్లింపు మరియు సిపియస్ విషయంలో ప్రభుత్వ మొండివైఖరిని నిరసిస్తూ చేపట్టిన ఆక్రందన దీక్షలను విజయవంతం చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి ఉపాధ్యాయులను కోరారు. ఈ మేరకు పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు నిర్వహించిన ఆక్రందన దీక్షల పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రమణారెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగ ఉపాధ్యాయులు తమ కుటుంబసభ్యుల వివాహాలు, గృహనిర్మాణాలు, వైద్యఖర్చుల లాంటి అత్యవసర పనులకు ఉపయోగపడతాయనే భావనతో ప్రతినెల తమ జీతాలనుండి మినహాయించి జిడ్పీపిఎఫ్, ఎపిజిఎల్ఐ లాంటి వాటిలో పొదుపు చేసుకున్న సొమ్మును తీసుకోవడానికి లోన్లు కొరకు, పదవీ విరమణ చెందినవారు తుదిచెల్లింపుల కొరకు ధరఖాస్తు చేసుకుని, ఖాతాలలో జమ అవుతాయని నెలల తరబడి, సంవత్సరకాలంగా కళ్లుకాయలు కాసేలా ఎదురుచూసి, విసిగి పోతున్నారన్నారు. కొందరైతే పెళ్లిల్లు లాంటి కార్యాలను వాయిదా వేసుకున్నారన్నారు.అదే విధంగా పెండింగ్ లో ఉన్న పదకొండో పీఆర్సి బకాయిలు,డిఏ బకాయిలు, సరెండర్ లీవ్ బిల్లుల చెల్లింపులు చేయకుండా ఉద్యోగులను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలన్నారు. కేవలం మన జిల్లాలోనే ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలు అన్నీ కలిపి సుమారు రెండు వందల యాభై కోట్లకు పైగా ఉన్నాయన్నారు. అదే రాష్ట్ర వ్యాప్తంగా అయితే రెండువేల కోట్లకు పైగా ఉన్నాయన్నారు. సెప్టెంబరులోగా అన్ని రకాల ఆర్థిక బకాయిలు చెల్లిస్తామని ఇచ్చిన హామీని అటకెక్కించారన్నారు. దసరాకు డిఏ ఇస్తామని సాక్షాత్తూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ఆచరణకు నోచుకోకపోవడం అన్యాయమన్నారు.అదేవిధంగా సిపియస్ ను రద్దు చేసి అధికారం లోకి వచ్చిన వారంలోపే ఓపియస్ ను అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి మాటమార్చి, జీవితాలకు ఎలాంటి గ్యారంటీలేని జిపియస్ ను అమలు చేస్తామని చెప్పడం ఉద్యోగ, ఉపాధ్యాయులను నిట్టనిలువునా మోసం చేయడం దుర్మార్గమన్నారు. ఓపియస్ ను అమలు చేసేంతవరకు వెనక్కుతగ్గే ప్రసక్తే లేదన్నారు.ఈ సమస్యల పరిష్కారం కోరుతూ రేపు శనివారం కడపలోని కలెక్టరేట్ ఎదుట జరిగే ఆక్రందన దీక్షలలో ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థికకమిటీ సభ్యుడు బి.బాలరాజు,సీనియర్ నాయకుడు బి.సుబ్బారెడ్డి, జిల్లా నాయకులు విజయ భాస్కర్, క్రిష్ణారెడ్డి, సుబ్రమణ్యం, జయరామిరెడ్డి, వెంకట్రామయ్య, మహబూబ్ షరీఫ్, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఎంత ఘోరం..

ఓకే రోజు అన్న దమ్ములను కబళించిన ప్రమాదాలు

విద్యుత్ ప్రమాదంలో అన్న, చూసేందుకు వస్తూ రోడ్డు ప్రమాదంలో తమ్ముడు మృతి

విశాలాంధ్ర-మైదుకూరు : ఒకేరోజు ఇద్దరన్నదమ్ములను వేరు వేరు ప్రమాదాలు మృత్యు ఒడిలో చేర్చాయి. వైయస్సార్ జిల్లా మైదుకూరు మండలం గంజికుంటలో ఈ ఘోరం విషాదం చోటు చేసుకుంది. పొలంలో విద్యుత్ షాక్‌తో అన్న నరేంద్ర కుమార్ అనే యువకుడు మృతి చెందారు. ఈ సంఘటన తో కన్నీరు మున్నీరైన ఆ కుటుంబానికి ఆయన తమ్ముడు కూడా రోడ్డు ప్రమాదంలో మరణించాడని మరో మృత్యు వార్త రావడంతో ఆ కుటుంబం తల్లడిల్లింది. ఒకే కుటుంబం నుంచి ఇద్దరు అన్నదమ్ములను ఒకే రోజు వేర్వేరు ప్రమాదాల రూపంలో మృత్యువు కబలించడంతో ఆగ్రామం విషాదంతో నిండి పోయింది. మైదుకూరు మండలం గంజికుంట గ్రామంలో పొలం పనులు చేసుకుంటుండగా నరేంద్ర కుమార్ అనే యువకుడు విద్యుత్ షాక్ తో మృతి చెందారు. అన్న మృతి చెందిన విషయం తెలియడంతో దుఃఖ సాగరంలో మునిగిపోయిన తమ్ముడు రాజేష్ త్వరగా ఇంటికి చేరుకునేందుకు బైక్ పై బయలుదేరి వస్తూ హైదరాబాద్ నుండి కొంత దూరం ప్రయాణించాక శంషాబాద్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఇద్దరు అన్నదమ్ములు ఒకేరోజు వేరు వేరు ప్రమాదాల్లో మృతి చెందడంతో ఆ గ్రామమే విషాదంలో నిండిపోయింది. కుటుంబ సభ్యులు బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

చంద్రబాబు కోసం అమీన్ పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ప్రముఖ ప్రసిద్ధి పేరు పఖ్యాతలు ఉన్న పెద్ద దర్గాలోని మన ప్రియతమ నాయకులు నారా చంద్రబాబునాయుడు మీద పెట్టిన అక్రమ కేసులు అన్నిటిని సంబంధించి రేపు సుప్రీంకోర్టులో జరుగుతున్న న్యాయ తీర్పు గాను న్యాయస్థానం ఇస్తున్న తీర్పు మనకు అనుకూలంగా రావాలని చెప్పి మరియు మన ప్రియతమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని చెప్పి ఆయన కడిగిన ముత్యం వలె బయటికి తిరిగి వస్తానని చెప్పి ఆశిస్తూ ప్రత్యేకమైన పూజలు తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ విఎస్ అమీర్ బాబు,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆలంకానిపల్లె లక్ష్మీ రెడ్డి,మాజీ సింగల్ విండో అధ్యక్షులుమన్మోహన్ రెడ్డి చేయడం జరిగిందన్నారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు బాధాకరమని ఆయన కడిగిన ముత్యం వల్లే బయటికి రావాలని దీని కొరకు అమీన్ పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త సంగం బీడీల అధినేత నసురుద్దీన్, మాజీ కార్పొరేటర్ జాకీర్ హుస్సేన్, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, కడప జిల్లా ఉపాధ్యక్షులు నక్కల శివరం, కడప నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, మాజీ సర్పంచ్ వెంకటేష్, మాజీ వార్డు నెంబర్ జయరాం రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాబా ఫక్రుద్దీను, 5 వ డివిజన్ ఇంచార్జ్ బండి జయ శేఖర్,38 వ డివిజన్ ఇంచార్జ్ ఆదిల్, ఉక్కయ్య పల్లె రవి శంకర్ యాదవ్ , మాజీ నీటి సంఘం అధ్యక్షులు అయ్యవారు యాదవ్ , ప్రముఖ న్యాయవాది లింగాల శివశంకర్ రెడ్డి , తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రెహమాన్ బుడిగ జంగం కాలనీ రాజు, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర అలీ,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కో వేలకుంట్ల శ్రీనివాసులు, కడప నగర మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్, మహిళా నాయకురాలు మాజీ నగర మహిళా అధ్యక్షురాలు చిప్పగిరి మీనాక్షి , అరుణ, తటగిరి నిర్మల, బీదోళ్ళ స్వర్ణలత, ఉమాదేవి, 47 వ డివిజన్ సీనియర్ నాయకులు వీరభద్రయ్య, భవన కార్మిక నాయకుడు వెంకటయ్య, బుద్దాయి పల్లె అబ్దుల్లా , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కడప నగర నాయకులు, డివిజన్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జిలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

రేపు జరిగే శాంతి ర్యాలీని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అమెరికా, ఇజ్రాయెల్, ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీల దుర్మార్గం పరాకాష్టకు చేరింది, వీటి దుష్టచర్యల నుండి పాలస్తీనీలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా శనివారం జరిగే శాంతి ర్యాలీలో పాల్గొని నినదించాలని సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ అన్ని ప్రజా సంఘాలకు, అన్నివర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం విలేఖరులతో మాట్లాడుతు అమెరికా ద్వంద వైఖరిని నిలదీశారు. మానవత్వత్వం ఉన్న ప్రతి ఒక్కరు రాజకీయాల కతీతంగా శనివారం జరిగే శాంతి ర్యాలీలో పాల్గొని ఇజ్రాయెల్ దాడులు ఆపేలా కేంద్రం పై ఒత్తిడి తెచ్చేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల కల్చరల్ కమిటీ విభాగం వారి ఆధ్వర్యంలో నూతన బీ.టెక్ విద్యార్థులకు ఆరబ్ద్ -2కె23 ఫ్రెషర్స్ డే ని కళాశాల సభా సమావేశ మందిరంలో బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్, ట్రేసరరీ సెక్రెటరీ కందుల రాజేశ్వరమ్మ మాట్లాడుతూ బీ.టెక్ లో ప్రవేశం కళాశాల ఎంపిక ప్రధానమని, నాలుగేళ్ల ఇంజనీరింగ్ విద్యను కాలాన్ని సద్వినియోగం చేసుకొని స్నేహ భావంతో మెలగాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించు కొని క్రమ శిక్షణ,పట్టుదలతో ముందుకు సాగాలనీ పేర్కొన్నారు. అనంతరం కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లాడుతూ విధ్యార్ధుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ మీ జీవితంలో ఈరోజు చిరస్మరణీయం రోజు అన్నారు. ప్రదానాచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యం వైపు దృష్టి పెట్టి బలాలు బలహీనతలు అంచనా వేసుకొని ప్రతిభ చూపాలని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, కోశాధికారి కందుల రాజేశ్వరమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రధానాచార్యులు డాక్టర్ విఎస్ఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పీ.ప్రేమ్ కుమార్, వివిధ విభాగాదిపతులు డీన్లు,కల్చరల్ కమిటీ సమన్వయ కర్త వీర శంకర్, హ్యూమన్ రిసోర్సెస్ ఎగ్జిక్యూటివ్ లీనా రస్థాపూర్, బోదన,బొదనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జికి సమ్మతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక రైల్వేస్టేషన్ ప్రాంగణంలో ప్రజల సౌకర్యార్థం అటూ, ఇటూ వెళ్లేందుకు వీలుగా ఫుట్ఓవర్ బ్రిడ్జిని పొడిగించేందుకు రైల్వేశాఖ సమ్మతించింది. ఆ మేరకు మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డికి రైల్వే ఉన్నతాధికారులు లేఖ పంపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి చొరవ, కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి కృషి మేరకు రైల్వే అధికారులు స్పందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలు అటు వైపు, ఇటు వైపు రాకపోకలు కొనసాగించేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఉపకరిస్తుందని ఆయన పేర్కొన్నారు. కౌన్సిలర్ కల్లూరి చంద్ర ఓబుల్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ కూడా సంతోషం వ్యక్తం చేసి నాయకులకు, రైల్వే అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

భాగవత సప్తాహం ప్రారంభం

విశాలాంధ్ర -పులివెందుల టౌన్: బాలాజీ జిల్లా సత్యవేడు నియోజకవర్గం తడ పరిధిలోని శ్రీసిటీ లో వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం భాగవత పఠనం ప్రారంభించినట్లు భక్త సమాజ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశావతారాల కథా వైభవమే భాగవత సప్తాహం సారాంశం అన్నారు. లోక కళ్యాణం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మనిషి జీవిత లక్ష్యం జీవన విధానం తదితర అంశాల గురించి భాగవతం తెలియజేస్తుందన్నారు. వారం రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, భక్తులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

అన్నపూర్ణ దేవి అలంకారంలో వాసవి మాత

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరులో శరన్నవరాత్రి ఉత్సవాలో భాగంగా గురువారం ఐదవ రోజు అన్నపూర్ణ దేవి అలంకారంలో కొలువు దీరిన వాసవి మాతను దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్తా, ఉపాధ్యక్షులు దొంతు వెంకటసుబ్బయ్య, కోశాధికారి ఎలిసెట్టి వెంకట గురు ప్రసాద్ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

భాగ్యనగర్ కాలనీలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

విశాలాంధ్ర-జమ్మలమడుగు : మున్సిపాలిటీ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలో బాబుతో నేను, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర సంవత్సరంలలో నాలుగు సార్లు కరెంట్ బిల్లులు, 8 సార్లు బస్సు చార్జీలు పెంచి పేద మధ్యతరగతి వాళ్ళని ఇబ్బందులు గురిచేస్తుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా మభ్యపెడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ పేదలను సంపన్నులు చేయడమే తెలుగుదేశం పార్టీ ఉద్దేశం అన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణా రెడ్డి, బాల పుల్లారెడ్డి, గౌస్ మోదిన్, మున్నా, అన్వర్ భాష, నజీర్, నాగూర్ భాష, షేక్షావలి, నజీర్ భాష, ఎం ఎం భాష, వెంకటరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, హనీఫ్, ఖాదర్, విజయ్ మోహన్ రెడ్డి,నాగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దసరా సెలవులు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : విద్యార్థులు దసరా సెలవులలో గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదివి విజ్ఞాన వంతులు కావాలని విశ్రాంత డిప్యూటీ డి. ఎం.హెచ్.ఓ డాక్టర్ మార్క రెడ్డి, జెవివి జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీమ్ వల్లి సూచించారు. బుధవారం స్థానిక గ్రంథాలయమూలో విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పుస్తక పఠనం తో విద్యార్థులు ఉత్తమ పౌరులుగా రానిస్తారన్నారు. ఈ సందర్భంగా జె వి వి జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీమ్ వల్లి విద్యార్థులకు ఆంగ్ల భాషలో గ్రామర్‌పై శిక్షణ నిచ్చారు.విద్యార్థులు ఆంగ్లమూలో మాట్లాడటం సాధన చేయాలని సూచించారు. సెలవులలో విద్యార్థులు గ్రంథాలయనికి వచ్చి అందుబాటులోని పుస్తకాలను చదవాలని గ్రంథాలయ అధికారి ఆఫ్రిది విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పతి అవార్డు గ్రహీత దాదాపీర్, ఉపాధ్యాయులు పీర్ బాషా పాఠకులు ఖదీర్ బాషా, ఖాజావలి, మునవర్, యస్విత, అయిమన్, లాస్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



నాడు -నేడు పనులను పరిశీలించిన రాష్ట్ర ప్రత్యేకాధికారి

విశాలాంధ్ర-పీలేరు:-నాడు -నేడు పనులను రాష్ట్ర ప్రత్యేకాధికారి పరిశీలకులు శ్రీనివాసులు పరిశీలించారు. గురువారం పీలేరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెయిన్, ప్రాథమిక పాఠశాలలు: బైపాస్ ఉర్దూ , బైపాస్ తెలుగు మరియు కోటపల్లి పాఠశాలలో జరుగుతున్న నాడు -నేడు పనుల లో భాగంగా ప్రభుత్వం సరఫరా చేసిన వస్తుసామాగ్రిని సెంట్రల్ ప్రొక్యూర్మెంట్ మెటీరియల్ పనుల పురోగతిని, ఏఏ పనులు పూర్తి చేసినారని,ఇంతవరకు ఎంత గ్రాంట్ విడుదలైనది ఎంత ఖర్చైనది, దానికి సంబంధించిన రిజిస్టర్లు రికార్డులు పరిశీలించడమైనది. టాయిలెట్స్‌లలో బాగా గాలి వెలుతురు ఉండేటట్లు, పనులు త్వరగా పనులుపూర్తి కావడానికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు వై. లోకేశ్వర రెడ్డి, బి.పద్మావతమ్మ, ఫీల్డ్ ఇంజనీర్ రమేష్, ఉన్నతపాఠశాల పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు సురేంద్ర నాథరెడ్డి, ప్యారూఖాన్, ,బైపాస్ ఉర్దూ మరియు తెలుగు, కోటపల్లి ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాదిక్ ఆలి,బాలక్రిష్టారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, సీ.ఆర్.పీలు మురళీధర్ రాజు, నాగరాజ, అశోక్, మాధవి, సచివాలయ సహాయ ఇంజనీర్ మహేంద్ర నాయక్ మరియు విద్యాశాఖ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అధిక లోడుతో వెళ్తున్న రెండు ఆటోలు సీజ్: డ్రైవర్లు అరెస్టు

విశాలాంధ్ర-రామాపురం : కర్నూలు - చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం దర్గా రోడ్డు సమీపంలో ఉన్న ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద గురువారం వాహనాలను తనిఖీ చేస్తుండగా అధిక లోడుతో వెళ్తున్న 2 ఆటోలను సీజ్ చేసి ఆటో డ్రైవర్లను అరెస్ట్ చేసినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు తనిఖీల్లో భాగంగా ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీ చేస్తుండగా ఆటోలలో అధిక లోడుతో మనుషులను తీసుకు వెళ్తుంటే వాటిని సీజ్ చేసి ఆటో డ్రైవర్లను అరెస్ట్ చేసినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు జాతీయ రహదారిపై అధిక లోడుతో వెళ్ల రాదని అలాగే ఆటో డ్రైవర్లు అధిక జనాన్ని ఎక్కించరాదని ఆయన అన్నారు. పతి వాహనదారునికి డ్రైవర్ లైసెన్స్ తో పాటు ఆర్.సి.రికార్డులు దగ్గర ఉంచుకోవాలన్నారు. స్కూటర్ లిస్టులు ప్రయాణం చేయువారు వారి వద్ద లైసెన్ తో పాటు ఆర్.సి హెల్మెంట్ తప్పకుండా ఉండాలన్నారు. మద్యం తాగి ఎవరైనా డ్రైవింగ్ చేస్తే డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్ తో తనిఖీ చేసి వారిపై కేసు నమోదు చేస్తామన్నారు. వాహనాలను తనిఖీ చేసేటప్పుడు వాహనదారులు సంబంధిత అధికారికి రికార్డులను చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్ శర్మ. హెడ్ కానిస్టేబుల్ రఫీ. పోలీస్ సిబ్బంది హరిప్రసాద్. శివప్రసాద్. అబ్దుల్ కలాం. తదితరులు పాల్గొన్నారు.

అట్టడుగు వర్గాల ఆరోగ్యాన్ని కాపాడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష : చైర్మన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యం అట్టడుగు వర్గాల ఆరోగ్యాన్ని కాపాడుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు పేర్కొన్నారు. గురువారం చియ్యవరంలో సర్పంచి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య చరిత్రలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టామన్నారు. 3250 వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. తహశీల్దారు బి.రామ మోహన్ మాట్లాడుతూ ప్రజల ఇంటి ముంగిటకే వైద్య సేవలు అందించే ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ఇలాంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. సర్పంచి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు సంజీవని అని పేర్కొన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్స్ ను ముఖ్య అతిథులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇఓ పీఆర్డి సిహెచ్ నాగార్జున రావు, జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, ఎంపిటిసి విజయ, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, ఆశా వర్కర్లు, వైసిపి గిరిజన సంఘం నాయకులు చంద్ర స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హౌస్ ఫెడ్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తాం

- మదనపల్లె హౌస్ ఫెడ్ అధ్యక్షులు ఎం.రామమోహన్ స్పష్టం

విశాలాంధ్ర-మదనపల్లె రురల్: ది మదనపల్లి ఇఐఇ సిటిజన్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులుగా ముష్టురు రామమోహన నియమితులయ్యారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులుగా తనను నియమించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.అదేవిధంగా పేదలు ఇళ్లు నిర్మించుకోడానికి తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేస్తామని,అదేవిధంగా ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలకు రుణాలు మంజూరు చేస్తామన్నారు.ఇళ్లు నిర్మించుకోవాలనే నిరుపేద కలలను తమ సంస్థ సాకారం చేస్తుందన్నారు.అంతేకాకుండా సహకార బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.తనకు ఈ పదవి దక్కడానికి ప్రత్యక్షంగా,పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు.

భద్రకాళి అమ్మవారికి బంగారు కాసుల దండ వితరణ

విశాలాంధ్ర-రాయచోటి:శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానమునకు అన్నమయ్య జిల్లా రాయచోటి టౌన్ యందు మాసాపేట రెడ్డువారిపల్లె గ్రామ వాస్తవ్యులైన మడితాటి రత్న శేఖర్ రెడ్డి శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కమిటీ మెంబర్ అయినటువంటి సుమతి వీరి కుటుంబ సభ్యులు శ్రీ భద్రకాళి అమ్మవారికి బంగారు కాసుల దండ 45 గ్రాముల 600 మిల్లీలు 2,55,360 రూపాయలు విలువగల బంగారు వస్తువును ఆలయ చైర్మన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో డివి రమణారెడ్డి, అర్చకుల సమక్షంలో దేవస్థానమునకు స్వాధీనం చేసి ఉన్నారు. వీరి కుటుంబ సభ్యులకు దేవస్థానం యందు అర్జున పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు వారికి అందజేశారు వీరి కుటుంబ సభ్యులకు శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో ఉండవలెను దేవస్థానం అర్చకులు ఆశీర్వదించి ఉన్నారు.

పుంగనూరు అల్లర్ల ఘటనలో పోలి శివ కుమార్‌కి హైకోర్ట్‌లో బెయిల్ మంజూరు

విశాలాంధ్ర -రాజంపేట:తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పుంగనూరు పర్యటనలో లో భాగంగా జరిగిన అల్లర్ల ఘటనలో పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసు నమోదు చేయగా హైకోర్ట్ వారు టీఎన్ఎస్ఎఫ్ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షలకి యన్ స్పెటరి బెయిల్ మంజూరు చేయడం జరిగినది.ఈ సందర్భంగా సహాయసహకారాలు అందించిన తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు గారికి పోలి శివకుమార్ ధన్యవాదములు తెలియజేశారు.

కిట్ల పంపిణీలో పాల్గొన్న జనసేన నేతలు

విశాలాంధ్ర-సుండుపల్లె : జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ ముఖరం చాంద్, యువ నాయకులు అతికారి దినేష్‌లు మాట్లాడుతూ జనసేన పార్టీ జెండాను రాజంపేటలో ఎగుర వేయాలన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సారధ్యంలో జనసైనికులు అందరూ పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. అనంతరం కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకురాలు కీర్తన, మండల వీరమహిళ రెడ్డిరాణి, రామ శ్రీనివాసులు, ఒంటేరు రాజా, మడితాడు సలీం, మున్నా, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

విశాలాంధ్ర-రామసముద్రం: ప్రజా సంక్షేమమే వైకాప ప్రభుత్వ ధ్యేయమని ఆర్ నడుంపల్లి సర్పంచ్ ఆదినారాయణ జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి ఎంపీటీసీ రెడ్డి యాదవ్ తెలిపారు జగనన్న సురక్ష ఆఖరి రోజు అయిన గురువారం మండలంలోని ఆర్ నడుంపల్లిలో జరిగినది ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజల వద్దకు వైద్య సేవల ను తీసుకొచ్చేందుకు ఈ పథకం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు సేవ చేసేందుకు ప్రవేశపెట్టిందని కొనియాడారు అన్ని రకాల వైద్య సేవలు ఈ శిబిరంలో వైద్యులు అందిస్తారని చెప్పారు ప్రజలు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి ఎంపీడీవో నారాయణస్వామి వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి డాక్టర్ లీల ఎగ్జిక్యూటివ్ మెంబర్ కృష్ణారెడ్డి కన్వీనర్ నందకుమార్ రెడ్డి డాక్టర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడమే గడప గడపకు మన ప్రభుత్వం లక్ష్యం : ఎంపి, ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో పర్యటించి పేదలకు ప్రభుత్వ పథకాలు అందాయా లేదా అని తెలుసుకుని అందని వారికీ మంజూరు చేయడమే గడప గడపకు మన ప్రభుత్వం ఎకైక లక్ష్యం అని రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం పుల్లంపేట మండలం పివిజి పల్లి గ్రామసచివాలయ పరిధిలోని అనంతయ్యగారిపల్లి గ్రామమంలో వైసిపి సీనియర్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపి, ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి జగనన్న పథకాలకు సంబంధించిన బుక్ లెట్ అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. పేద, బడుగు బలహీను వర్గాల అభివృద్ధి వైసిపి కే సాధ్యం అన్నారు. నాడునేడు పనులను పరిశీలించారు. పుల్లంపేట మండలాధ్యక్షులు ముద్దా వెంకటసుబ్బారెడ్డి (బాబుల్ రెడ్డి), కొల్లం గంగిరెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమవర్మ, తహశీల్దార్ నరసింహ కుమార్, ఎంపిడిఓ రఘురాం, మండల కన్వీనర్ ముస్తాక్, జెడ్పిటిసి రామనాధం, రామసుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, బికె మణి, పార్థసారధి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లు, మహిళలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్యకర సమాజం: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అన్నారు. గురువారం రాయచోటి రూరల్ చెన్నముక్కపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న సురక్ష వైద్య శిబిరంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు తీరును, పలు విభాగాలను మందుల నిల్వలను ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.... జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అందిస్తున్న వైద్య సేవలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద ఎత్తున జగనన్న సురక్ష ఆరోగ్య వైద్య శిబిరాలు జరుగుతున్నాయి. జిల్లాలోని ప్రతి సచివాలయ పరిధిలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి వైద్య శిబిరంలో తప్పనిసరిగా కంటి వైద్యులు ఉంటారు. ప్రతి వైద్య శిబిరంలో అవసరమైన వారికి దాదాపు 120 మంది వరకు కంటి అద్దాలు ఇస్తున్నారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ముగిసిన పిదప ఇంటింటికి ఏఎన్ఎం వచ్చి ఆరోగ్యశ్రీకి ఎవరెవరిని రెఫర్ చేశారో వారందరికి నెట్వర్క్ హాస్పిటల్ ద్వారా ట్రీట్మెంట్ చేయించడం జరుగుతోంది. వాలంటీర్ మరియు ఏఎన్ఎంలు ఆరోగ్య సర్వేతో పాటు గ్రామ సచివాలయ పరిధిలోని సిడిఎన్సిడి సర్వే జాబితా వివరాలు ఆధారంగా రోగులను గుర్తించి ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకుండా మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆయా సచివాలయాల పరిధిలో ప్రజలందరూ ఈ జగనన్న సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు కోరారు. అనంతరం వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి కంటి వెలుగు కార్యక్రమం కింద జిల్లా కలెక్టర్, ఏపీఐఐసీ డైరెక్టర్, మండల స్పెషల్ ఆఫీసర్, సర్పంచ్ లు కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి బి.రాజశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ కే కొండయ్య, ఎంపీడీవో మల్ రెడ్డి, వైద్యాధికారులు ప్రజలు పాల్గొన్నారు.

ఉర్దూ భాష ప్రాచుర్యాన్ని విస్తరింప చేయాలి

రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

విశాలాంధ్ర-పీలేరు:-ఉర్దూ భాష ప్రాచుర్యాన్ని, గొప్పతనాన్ని , విశిష్టతను విస్తరింపజేయాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ కోరారు. గురువారం వాల్మీకిపురంలోని ఉర్దూ అకాడమీ కేంద్రంలో నిర్వహించిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉర్దూ భాష ఎంతో ప్రాచీనమైనదని, ఈ భాష తియ్యదనాన్ని, మాధుర్యాన్ని ప్రతి ఒక్కరూ ఆస్వాదించే విధంగా స్థానిక ఉర్దూ అకాడమీ కేంద్ర అభివృద్ధి కమిటీ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉర్దూ భాషను ద్వితీయ అధికార భాషగా అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉర్దూ భాషలో ఆయా కార్యాలయాల బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఉర్దూ అకాడమీ అభివృద్ధి కమిటీ సభ్యులు ఇలాంటి అంశాలపై శ్రద్ధ చూపాలని , దీనివలన ఉర్దూ భాష ఔన్నత్యం మరింత పెరుగుతుందన్నారు. అలాగే రెండు, మూడు నెలలకోసారి ఉర్దూ భాషకు సంబంధించిన సాహితీ కార్యక్రమాలను నిర్వహించాలని , ఇందులో భాగంగా ఉర్దూ కవి సమ్మేళనాలు, సెమినార్లు , ఉర్దూ భాష వలన కలిగే ప్రయోజనాల గురించి వివరిస్తూ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. వాల్మీకిపురంలో ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణ కేంద్రం, గ్రంథాలయాలకు సొంత భవన నిర్మాణానికి అవసరమైన స్థలం కోసం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని కలిసి కృషి చేయాలన్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ సెక్రటరీ మస్తాన్ వలి ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ ఉర్దూ భాషాభివృద్ధికి, ఉర్దూ అకాడమీ సేవల విస్తరణకు కమిటీల సభ్యులు, భాషాభిమానులు సహకరించాలన్నారు. వాల్మీకిపురం ఉర్దూ అకాడమీ కేంద్రంలో వసతుల కల్పనకు విరాళాల రూపంలో సహకరించిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ కన్వీనర్ జవాద్ హుస్సేన్ మాట్లాడుతూ జిల్లాలో వాల్మీకిపురం ఉర్దూ భాషకు పుట్టినిల్లు వంటిదని, ఉర్దూ సాహితీ కార్యక్రమాలకు ఇక్కడే అంకురార్పణ జరిగిందని గుర్తు చేశారు. విశ్రాంత హిందీ ఉపాధ్యాయుడు సయ్యద్ కరీమ్ సాహెబ్ ఈ సందర్భంగా రూ.ఐదు వేలను నగదు విరాళంగా అందించారు. దాతలు కరీమ్ సాహెబ్, షబ్బీర్ లను సత్కరించారు. ఈ సమావేశంలో కమిటీ అధ్యక్షుడు అమీర్ హుస్సేన్, కన్వీనర్ జవాద్ హుస్సేన్, మండల కో ఆప్షన్ సభ్యుడు మహబూబ్ బాషా, హై స్కూలు రిటైర్డ్ హెచ్ఎం జీఎస్ బషీర్ అహ్మద్, సహారా ట్రస్ట్ అధ్యక్షుడు సాదిక్ అహ్మద్,టీచర్ మహబూబ్ అలీ ఖాన్, గ్రంథాలయ అధికారులు ఆబిద్ హుస్సేన్, జాహెద్ హుస్సేన్ , కంప్యూటర్ సెంటర్ ఇన్చార్జి ఫైరోజ్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

లక్షలలో ఇంద్రమ్మ కాలనీ అమ్మకాలు -రీ సర్వేలో అవకతవకలు

సమావేశానికి హాజరుకాని అధికారులపై కలెక్టర్ కు ఫిర్యాదు

విశాలాంధ్ర-గుర్రంకొండ: మండల సర్వసభ సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ సీతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు హాజరై మండల అభివృద్ధి నివేదికను తెలియపరిచారు ఈ సందర్భంగా సింగల్ విండో అధ్యక్షులు నక్క చంద్రశేఖర్ మాట్లాడుతూ సరిమడుగు గ్రామంలో రీ సర్వే అనేక అవకతవకలు జరిగాయని డిజిటల్ పాస్ బుక్కులలో లో భ్దిదారుల భూమి విస్తీర్ణ సరిగా నమోదు కాలేదని రీ సర్వేలో నాటిన రాళ్లను ప్రజలు పెరికి పారవేస్తున్నారని సభా దిష్టికి తెచ్చారు అలాగే గుర్రంకొండ ఎంపీటీసీ కదిరుల్ల మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో కొందరు వ్యక్తులు ఖాళీగా ఉన్న జాగాలను లక్షలలో అమ్మకాలు జరుపుతున్నారని ఈ విషయాన్ని గత మండల సమావేశ దృష్టికి తీసుకువచ్చిన అధికారులు పట్టించుకోవడం గమన్హార్యం అన్నారు అలాగే కొత్తగా వేసిన లేఔట్ లో డబ్బు ఇచ్చిన వారికే అధికారులు ఇండ్లు మంజూరు చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమని తెలపగా స్పందించిన తహసిల్దార్ ఖాజాబీ అలాంటివారు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తెస్తే సస్పెండ్ చేస్తామని హామీ ఇచ్చారు ఆర్బి కె చైర్మన్ జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ సమావేశానికి అధికారులు రాకపోవడం ఆవేదన తెలిపారు తరిగొండ గ్రామంలో బియ్యము అందివ్వడకుండా నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు త్రీవ ఆవేదన చెందుతున్నారని ఎంపీటీసీ సభా దృష్టికి తెచ్చారు ఉలవల్ల పంపిణీ 29 లక్షల సబ్సిడీతో మండలానికి మంజూరు అవడంతో రైతులు అందించామని ఏవో రత్నమ్మ తెలిపారు అనంతరం మండల ప్రత్యేక ఆహ్వానితులు యోగేంద్ర మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు తెలిపిన సమస్యలను పరిష్కరించాలని అప్పుడే సర్వసర సమావేశం యొక్క విలువ తెలుస్తుందని ప్రజలకు ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు సర్పంచ్ మస్తాన్ రెడ్డి రావణక్ ఎంపీటీసీ రాజగోపాల్ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన విక్టరీ

విశాలాంధ్ర-పీలేరు:-రాజంపేట ఎమ్మెల్యే మేడ మల్లికార్జున్ రెడ్డికి పీలేరు వైయస్సార్సీపి పార్టీకి చెందిన ఎంపిటిసి విక్టరీ వెంకటరమణారెడ్డి గురువారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణంలోని తిరుపతి రోడ్డులో ఉన్న జర్నలిస్ట్ కాలనీలో ఎంపిటిసి విక్టరీ వెంకటరమణారెడ్డి నూతన గృహప్రవేశానికి రాజంపేట ఎమ్మెల్యే విచ్చేసారు ఆయనకు కుటుంబ సమేతంగా సాదర స్వాగతం పలుకుతూ ప్రత్యేకంగా ఆహ్వానించారు. అదేవిధంగా పీలేరు యువ నాయకులు, యువకిశోరం, మాజీ సర్పంచ్ హబీబ్ బాషాకు వెంకటరమణారెడ్డి మరో విశిష్ట అతిథిగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలోఎంపీటీసీ శోభారాణి జయపాల్ రెడ్డి,ఇబ్రహీం,వార్డు సభ్యులు శ్రీనాథ్ రెడ్డి, అభిద్,పరమేష్,నాయకులు సచిన్,ఏయంసీ డైరెక్టర్ మునీర్ బాషా, రవీంద్రనాథ్ రెడ్డి,జిలానీ,ప్రదీప్,ముస్తాక్ పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

విశాలాంధ్ర-పీలేరు:- అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారి బి చంద్ర నాయక్ పీలేరు మండలంలోని వేపుల బైలు గ్రామంలో నిర్వహించిన పంటకోత ప్రయోగం వేరుశనగ పంటలో పర్యవేక్షించారు. ఈ ప్రయోగం ద్వారా వచ్చిన దిగుబడిని పరిశీలించి 5 %౦% 5 మీటర్లలో వచ్చిన దిగుబడి 5.450 కిలోల వేరుశనగ పచ్చి కాయల బరువును బట్టి ఎకరాకు 16 బ్యాగులు వేరుశనగ దిగుబడి రావచ్చని అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వై.వి రమణ రావు, మండల వ్యవసాయ అధికారిని రమాదేవి .వేపుల బైలు ఆర్బికే ఇన్చార్జ్ మాధురి మరియు రైతులు హాజరైనారు.

క్రీడా విజేతలకు అభినందించిన జడ్పీటీసీ దంపతులు

విశాలాంధ్ర-పీలేరు:- క్రీడా రంగంలో గెలుపు, ఓటములు సహజమని, అందుకు క్రీడాలలో సహనం కోల్పోకూడదని కె.వి పల్లి మండల యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, జడ్పీటీసీ గజ్జల శ్రుతిశీన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బుర్రవాండ్ల పల్లినందు ఉన్న వేణుగోపాల స్వామి ఆలయం వద్ద మహ భారత యజ్ఞం నిర్వహించిన సందర్భంగా మరియు కంభంవారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆటలు పోటీలు నిర్వహించిన సందర్భంగా విజేత నిలిచినవారిని అభినందించారు.

గంధం అలంకారంలో అమ్మవారు

విశాలాంధ్ర-రామసముద్రం:దసరా మహోత్సవాలు పురస్కరించుకొని మండలంలోని పలు అమ్మవారి ఆలయాలలో గురువారం పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు మండలంలోని మాలేనత్తం పంచాయితీ మూగ ఎర్రపల్లె గ్రామంలో వెలసిన శ్రీ పటాలమ్మ అమ్మవారు గంధం అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు ఆలయ అర్చకులు శివశంకర్ దీక్షితులు అమ్మవారిని అలంకరించి అభిషేకాలు అర్చనలు చేశారు చుట్టుపక్కల గ్రామాలనుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు.

చంద్రబాబుకోసం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర -గుర్రంకొండ: టిడిపి నాయకులు కార్యకర్తలు తో కలిసి మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు అరెస్టు విడుదల కావాలని టిప్పు సుల్తాన్ గురువైన కమల భాష దర్గా దగ్గర రిమాండ్ నుంచి రేపు బయటికి రావాలని ప్రార్థన నిర్వహించారు. కడిగిన ముత్యం లాగా తిరుగులేని నాయకుడిగా రావాలని దేవునికి చేతులెత్తి దువాని నిర్వహించారు రాష్ట్రం బాగుపడాలన్న అభివృద్ధి చెందాలన్న యువతకు ఉద్యోగాలు రావాలన్నా రాజధాని నిర్మించాలని మరోమారు చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కావాలని స్కిల్ డెవలప్మెంట్ మరో మరో అభివృద్ధి జరగాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎజాజ్ అహ్మద్ సుబ్బన్న రమణ భాస్కర జమీర్ మౌలా ఎహసాన్ తన్వీర్ అహ్మద్ సిద్ధిక్ రషీద్ కార్పెంటర్ బాబు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు .

మీట్స్ లో కెరీర్ డెవలప్మెంట్

విశాలాంధ్ర -మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ నందు ఏంసిఏ విభాగము వారు కెరీర్ డెవలప్మెంట్ మరియు పర్సనాలిటీ డెవలప్మెంట్ పై అవగాహన సదస్సు ను ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ప్రకృతి వనం ప్రసాద్ పాల్గొన్నారు. కార్యక్రమం లో అయన మాట్లాడుతూ విద్యార్థులు వారి వారి కెరీర్ పై శ్రద్ధ వహించడమే కాకుండా ఆరోగ్య విషయాలలో జాగ్రత్తలు వహించాలని, మనం రోజు తీసుకొనే ఆహారం లో శ్రద్ధ వహించడం ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో, వ్యక్తిత్వ వికాసంలో లక్ష్యాల్లో, సంస్కృతి, విలువలు, విశ్వాసాలు ప్రధానపాత్ర వహిస్తాయి అని, ప్రతి ఒక్కరు ఆత్మ విశ్వాసం, మానవ ప్రయత్నం, సాహసం, ధైర్యం, సకాలంలో నిర్ణయాలు తీసుకోవడం వంటివి విజయాలను, వైఫల్యాలను నిర్దేశిస్తాయి అని అన్నారు. మనం వాడే ఏ ఆహారమైన మనకు అనారోగ్యానికి గురికాకుండా ఉండేలా చూసుకోవాలని అన్నారు. పురాతన కాలం నాటి ఈ మిల్లెట్స్ అనారోగ్యానికి కారణమయ్యే రోగాలను దూరం చేస్తాయి. జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు, సామలు మొదలైనవి చిరుధాన్యాలుగా వర్గీకరించవచ్చు. అయితే వీటిని తినడమే కాదు, సరైన రీతిలో వండటం కూడా ముఖ్యమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

బిల్వ వృక్ష విహారిణిగా దుర్గా మాతాజీ

విశాలాంధ్ర- రామాపురం : చరణ్ నవరాత్రి శ్రీ సద్గురు దర్గా మాతాజీ ఉత్సవా మండలంలోని నీలకంఠ రావు పేట సమీపంలో ఉన్న శ్రీ దర్బా సాయి నగర్ లో కొలువైన శ్రీ సద్గురు దర్గా మాతాజి బిల్వ వృక్ష విహారిణి గా అలంకారంలోను. నీలకంఠరావుపేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో మోహిని అలంకారముతో గురువారం భక్తులకు దర్శనమిచ్చింది. బెంగళూరుకు చెందిన వేద పండితులచే ఉదయం నుండి మహా గణపతి పూజలు. గంగపూజ .నవగ్రహాల పూజ. కలశస్థాపన .అభిషేక పూజలు. జపాలు. హెూమాలు .తీర్థ ప్రసాదాలు .మహా మంగళహారతి భక్తులకు అందించారు. రాత్రికి శ్రీ చక్ర పూజ కుంకుమార్చనలు చేశారు. పలు ప్రాంతాల నుండి దర్బార్ సాయి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

దళితుల అభివృద్దే ధ్యేయం

మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు

విశాలాంధ్ర - రాజంపేట: దళితుల అభివృద్దే ధ్యేయమనీ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం సంజీవ్ అన్నారు. గురువారం మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యనమల సుదర్శన్ ఆదేశాల మేరకు ఆర్అండ్‌బి భవనంలో అన్నమయ్య జిల్లా మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో రాజంపేట మండల కేంద్రానికి చెందిన మోడపోతుల కిరణ్ కుమార్ ను డివిజన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మోడపోతుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ మాలల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా సంబంధించిన అన్ని కార్యక్రమాలకు గ్రామస్థాయి నుంచి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పెద్ద జయప్రదం చేస్తామని పేర్కొన్నారు. తనపై విశ్వాసంతో ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు యామల సుదర్శన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం సంజీవ్ గారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి లాయర్ జెల్లి నారాయణ. సీనియర్ నాయకులు నాగసుబ్బయ్య. కోర్టు శివరాం. హరిబాబు. చంద్రమోహన్. కన్నయ్య.శీను. రాజంపేట నియోజక వర్గం కోడూరు నియోజవర్గం మాల మహానాడు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చిదానంద గౌడ్ చిత్రపటానికి ఘన నివాళి

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసిన శంకర్రావు గురువారం రాజంపేట పట్టణం ఈడిగపాలెం వీధిలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సీనియర్ నాయకుడు స్వర్గీయ చిదానంద గౌడ్ చిత్రపటానికి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ యదానంద గౌడ్ బీసీల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. చిదానంద తన సొంత నిధులతో ఎంతోమందికి సహాయం చేసిన నిస్వార్థ సేవా తత్పరుడని అన్నారు. ఆయన చివరి దశలో కూడా బీసీల సంక్షేమం గురించే ఆలోచించారని చెప్పారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వారి కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పట్టుపోగుల ఆదినారాయణ, హరిప్రసాద్, నాగరాజు, సీనియర్ జర్నలిస్టు మలిశెట్టి సుబ్బరాయుడు, న్యాయవాదులు దాసరి కళాధర్ బాబు, దాసరి శివరాం గౌడ్ ,ఉపాధ్యాయుడు పాటూరి ఆదినారాయణ, మిట్టా రామోజీరావు శెట్టి , మైనార్టీ నాయకుడు షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

తల్లి జ్ఞాపకార్థం చిన్నారులకు అన్నదానం..మదనపల్లె ప్రెస్‌క్లబ్ ప్రెసిడెంట్ రమేష్ రాయల్

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: నిమ్మనపల్లి మండలం చల్లవారిపల్లికి చెందిన శాంతమ్మ 5వ వర్ధంతి సందర్భంగా గురువారం మదన పల్లి పట్టణంలోని చైతన్య అనాధ ఆశ్రమంలో చిన్నారులకు ఆమె కుటుంబ సభ్యులు అన్న దానం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తల్లి జ్ఞాపకార్థం ప్రతి సం వత్సరం ఆమె వర్ధంతి రోజున ఏదో ఒక సేవా కార్యక్రమం చేయడం పరిపాటని ఈ సంవత్సరం అనాధాశ్రమంలో అన్నదానం చేస్తున్నామన్నారు. అనంతరం ఆశ్రమ నిర్వా హకులు మాట్లాడుతూ తల్లి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేస్తున్న కుటుంబ సభ్యులను అభినందనలు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కృష్ణమూర్తి, కల్పన, రమేష్ రాయల్, మాలతి, చార్విక్, వేదిక్, జ్ఞాపిక, అకిరా తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్యాయత్నం

7

విశాలాంధ్ర-మదనపల్లి : కుటుంబ కలహాలతో ఓ మహిళ విషం తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. చౌడేపల్లి మండలంలో గురువారం జరిగిన ఘటనపై బాధితురాలి కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి.. గంగవరానికి చెందిన విశ్వనాథ్ భార్య రమాదేవి(30) భర్తతో గొడవపడి ఐదు నెలల క్రితం చౌడేపల్లి మండలంలోని మిట్టూరు లోని పుట్టి నింటికి వచ్చేసింది. భర్తతో ఎడబాటుగా ఉంటుందని భావించిన విశ్వనాథ్ ఉదయం చౌడేపల్లి మండలం మిట్టూరులోని అత్తగారి ఇంటికి వచ్చాడు. భార్యను కాపురానికి పంపిం చాలని అత్త, మామలతో గొడవపడ్డాడు. దీంతో విశ్వనాథ్ భార్య రమాదేవి తన భర్త తల్లిదండ్రులను వేధిస్తున్నాడని మనస్థాపం చెంది విషంతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబీకులు బాధితురాలని చికిత్స నిమిత్తం హుటాహుటిన 108 వాహనములు మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటూ ఉంది. గడనపై చౌడేపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రెండు బైకులు ఢీ.. ఆరుగురికి తీవ్ర గాయాలు

గాయపడ్డ వారిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరం

విశాలాంధ్ర-మదనపల్లి : పెద్ద తిప్ప సముద్రం మండలంలోని కుమ్మరపల్లిలో గురువారం రెండు బైకులు ఎదు రెదురు ఢీకొని అరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనపై పీటీఎం పోలీసుల కథనం మేరకు వివరాలు.. పీటీఎం మండలం, మద్దయ్యగారిపల్లికి చెందిన వి.చిరంజీవి (45) తన కొడుకులు శివసాయి(13), వినోద్ (15) లకు జ్వరం వస్తోందని గురువారం ఉదయం తన బైకులో బి. కొత్తకోట ప్రభుత్వ ఆస్పత్రికి పిల్లలను కూర్చోబెట్టుకుని బయలుదేరారు. స్కూటర్ మార్గ మధ్యంలోని కుమ్మరపల్లి వద్దకు రాగానే, కుమ్మరిపల్లికి చెందిన ముగ్గురు యువకులు అదే సమయంలో బైకులో వేగంగా వస్తూ చిరంజీవి ప్రయానిస్తున్న బైకును ఢీకొన్నారు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన తండ్రి బిడ్డలతో పాటు ఆపోసిట్ బైకులోని మరో ముగ్గురు మొత్తం అరుగురు గాయపడ్డారు. గాయపడ్డ వారిలో చిరంజీవి పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే 108 వాహనంలో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. బాధితులకు ఆసుపత్రి అత్యవసర విభాగం డాక్టర్లు మెరుగైన వైద్యం అందించినా చిరంజీవి ఆరోగ్యం కుదుటపడలేదు. దీంతో డాక్టర్ల సలహా మేరకు కుటుంబీకులు వెంటనే అతన్ని %ఱతీబజూఖ% రుయా ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డవారిలో చిరంజీవి పరిస్థితి విషమంగా ఉంది. తక్కిన ఐదు మంది కొత్తకోట మదనపల్లి లాల్ లో చికిత్స పొందుతున్నారు. పీటీఎం పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలోనే పిఎస్ కాలనీ గ్రామం రేగడిగుంట గారి పల్లె బస్టాపు సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహమ్మద్ రఫీ అనే వ్యక్తి గాయాలయ్యాయి. సంబేపల్లి మండలం రెడ్డివారి పల్లి గ్రామం గౌనుపల్లికి చెందిన మహమ్మద్ రఫీ తన ద్విచక్ర వాహనంలో రాయచోటి కి వెళుతుండగా రాయచోటి వైపు నుండి పీలేరు వైపు వెళుతున్న కారు ను ఢీకొన్న సంఘటనలో గాయాల య్యాయి. గాయపడ్డ వ్యక్తిని 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఆహ్వానం

విశాలాంధ్ర-రాయచోటి: సంబేపల్లి అంబేద్కర్ నగర్ కాలనీలో ఈనెల 23 నుంచి 25వ తేదీ వరకు జరిగే నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రికను మాజీ సర్పంచ్ గోపాల్ గురువారం టీటీడీ మాజీ బోర్డు మెంబర్ రాయచోటి నియోజవర్గ టిడిపి నాయకులు సుగవాసి ప్రసాద్ బాబుకు అందజేశారు. సంబేపల్లి గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన సీతారామ లక్ష్మణ ఆంజనేయ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట ఈనెల 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అర్హులందరూ జగనన్న చేదోడు పథకాన్ని సద్వినియోగం :జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్

12,641 మంది లబ్ధిదారుల ఖాతాల్లోకి 12,64,10,000 జమ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జగనన్న చేదోడు పథకాన్ని అర్హులం దరూ సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. గురువారం కర్నూలు జిల్లా, ఎమ్మిగ నూరు నుండి "జగనన్న చేదోడు పథకం" నాలుగవ ఏడాది లబ్ధిదారుల ఖాతాలోకి జమ చేసే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ వందాడి వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కృష్ణయ్య, వివిధ శాఖల అధికారులు, టైలర్లు, రజకులు, నాయి బ్రాహ్మణులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం దారిద్ర్య రేఖకు దిగువనున్న వెనుకబడిన వర్గాలు ఆర్థికంగా ఎదగడానికి, షాపులున్న రజక, నాయి బ్రాహ్మణ, టైలర్లకు ఏడాదికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతోందన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ డబ్బు ఇతర అవసరాలకు ఉప యోగించకుండా తమ ఆదాయ వనరులను పెంచుకోవ దానికి ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అర్హు లందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉన్నట్లయితే వెంటనే తమకు దగ్గరలోని సచివాలయాలలో దరఖాస్తులు సమర్పించుకోవాలన్నారు. అనంతరం జగనన్న చేదోడు పథకానికి సంబంధించి వరుసగా నాలుగో ఏడాది జిల్లాలోని 12,641 మందికి 12,64,10,000/- రూపాయల సంబంధించిన మెగా చెక్కును జిల్లా కలెక్టర్, జేసి చేతుల మీదగా టైలర్లు, రజకులు, నాయి బ్రాహ్మణులు లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేశారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాల్సిందే:ఓట్ ఫర్ ఓపిఎస్

విశాలాంధ్ర-రాయచోటి: సిపిఎస్, జిపిఎస్ విధా నాలను అంగీకరిం చమని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాల్సిం దేనని యుటియఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్ జాబిర్ డిమాండ్ చేశారు. యుటియఫ్ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు గురువారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పాత పెన్షన్ సాధనకై యుటియఫ్ జిల్లా నాయకత్వం నిరవధిక దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లా డుతూ పాత పెన్షన్ని అమలు చేస్తే ఆర్థిక సంక్షోభం వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసారు. 100 సం?ల వరకు ఆర్థిక భారమని చెప్పడాన్ని ఎద్దేవా చేసారు. పాదయాత్ర హామీని అమలు చేయకుండా దేశానికేకంతటికి ఆదర్శమని చెబు తున్న జిపిఎస్ విధానం, సిపిఎస్కి మరొక రూపం తప్ప ప్రత్యా మ్నాయం కాదని విమర్శించారు. నమ్మించి ఉద్యోగ, ఉపాధ్యా యులను మోసం చేసిందని తెలిపారు. 2024 ఎన్నికలలో ఓపిఎస్ని అమలు చేస్తామని చెప్పే పార్టీలకే ఉద్యోగ, ఉపా ధ్యాయ కుటుం బాలు మద్దతు ఇస్తాయని తెలిపారు. ఓపిఎస్అమలు చేసి ప్రజల పక్షాన వుంటారా? జిపిఎస్అమలు చేసి కార్పొరేట్లల పక్షాన వుంటారా? ప్రభుత్వాలు నిర్ణయించుకోవాలని 33 సం?ల సర్వీసు పూర్తయితేనే 50% పెన్షన్ ఇచ్చే జిపిఎస్, కాంట్రిబ్యూషన్ కట్టిం చుకునే జిపిఎస్ ఉద్యోగుల పాలిట మరణ శాసనం అని తెలిపారు. ఇప్పటికై ప్రభుత్వం జిపిఎస్ కాకుండా ఓపిఎసి ్ అమలు చేయాలని డిమాండ్ చేసారు. అక్టోబర్ 19న ప్రారంభమైన దీక్షలు ఓపిఎస్ సాధించేవరకు నిరవధికంగా కొనసాగుతాయని తెలియ జేసారు. అక్టోబర్ 20న అన్ని జిల్లాలోని రాజంపేట, పీలేరు, మదన పల్లి డివిజన్ కేంద్రాలలో దీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు. పాత పెన్షన్ సాధించే దాకా నిరవధిక దీక్షలు అన్ని స్థాయిలలో కొనసాగుతాయన్నారు. జిల్లా కేంద్రంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్, షేక్ జాబిర్, జిల్లా కోశాధికారి బి.చంద్ర శేఖర్, జిల్లా సి పి యస్ కన్వీనర్ సి.వి. రమణ మూర్తి, జిల్లా కార్యదర్శి రమణయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు దావూద్,సి పి యస్ సబ్ కమిటీ సభ్యులు ఫయాజ్, ఇమ్రాన్ దీక్షలో ఎస్ టి యు నాయకులు శివారెడ్డి, రవీంద్ర రెడ్డి, బిటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రవిశంకర్,ఎపీటీఎఫ్ 257 జిల్లా అధ్యక్షులు ఏ హరిబాబు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. దీక్షకు మద్దతుగా యుటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సురేంద్ర రెడ్డి, జిల్లా కార్యదర్శి అక్రమ్ బాషా, రాయచోటి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హఫీజుల్లా,రాజా రమేష్, సహాధ్యక్షులు రెడ్డి బసయ్య, సుండుపల్లె మండల అధ్యక్షుడు జి.శంకర్, వీరబల్లి మండల ప్రధాన కార్యదర్శి అమీన్,చిన్నమండెం మండల ప్రధాన కార్యదర్శి కిఫాయతుల్లా,కలకడ మండల ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, రమణయ్య, మధుసూదన్ రాజు,జి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

మహాచండీ దేవిగా దర్శన మిచ్చిన దేవరరాయి నల్లగంగమ్మ తల్లి

సంబేపల్లె శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయంలో వైభవంగా కొనసాగుచున్న దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-సంబేపల్లె : మహాచండీ దేవిగా శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి దర్శనమిచ్చారు.దశవిధాలైన పాపాలను హరించేది కనుకే 'దశహరా'ఇదే దసరాగా వాడుకలోకి వచ్చింది. దుష్టసంహారం ద్వారా ధర్మాన్ని నిలపడమే శరన్నవరాత్రి ఉత్సవాల్లో పరమార్థం. ఏటా ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి రోజు మొదలై ఆశ్వయుజ శుద్ధ దశమి వరకూ వైభవంగా ఉత్సవాలు జరుగుతాయి. ఈ ఏడాది శరన్నవరాత్రి ఉత్సవాలు అక్టోబరు 15 నుంచి అక్టోబరు 23 వరకూ సంబేపల్లె శ్రీ దేవరరాయి నల్లగం గమ్మ తల్లి ఆలయంలో ఆలయ నిర్మాణ కర్త మునగా మురళీ స్వామి, ఈఓ కొండారెడ్డి ల పర్యవేక్షణలో జరగనున్నాయి. ఈ సందర్భంగా దేవరరాయి నల్లగంగమ్మ తల్లి రోజుకో అలం కారంలో దర్శనమిస్తుంది. ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు మహాచండిగా భక్తులను అనుగ్రహిస్తోంది నల్లగంగమ్మ తల్లి. పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు.

వైభవంగా హోమాలు..

అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా వేద పండితులు సాయి శర్మ వేదమంత్రోచ్చరణల మధ్య హోమాలు నిర్వహించారు. ఉభయదా రులుగా రాయచోటి మండలం దూల్లవారిపల్లె కు చెందిన ఉపాధ్యాయుడు వెంకట్రామయ్య దంపతులు వ్యవహరించారు.

చండీ ఎలా అవతరించింది

చండీ దేవిని దయగల రూపంలో ఉన్నప్పుడు ఉమా, గౌరీ, పార్వతి, హైమవతి, శతాక్షి, శాకంభరీ దేవి, జగన్మాత, భవాని అని పిలు స్తారు. అలాగే భయంకరమైన రూపంలో ఉన్నప్పుడు ఆమె దుర్గ, కాళి , శ్యామ, చండీ, చండిక, భైరవి పేర్లతో పిలుస్తారు. ఈ అలం కారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుంటే మనసులో ఉన్న కోర్కె నెరవేరుతుందని చెబుతారు. శరన్నవరాత్రుల మహోత్సవాల్లో చండీదేవి ప్రాముఖ్యత వేరు. హిందూ పురాణాలు, హిందూ మత విశ్వాసాల ప్రకారం..రాక్షసులు ఇంద్రుడి సింహాసనాన్ని లాక్కునే సమయం వచ్చినప్పుడు దేవతలంతా శివుడి వద్దకు వెళ్ళి రాక్షసులు గురించి చెబుతారు. అప్పుడు పరమ శివుడు మాతృ దేవతను స్తుతించాలని కోరారు. అప్పుడు దేవతలంతా కలిసి మాతృ దేవతను ఆరాధించారు. అలా మాతృ దేవత అనుగ్రహంతో సరస్వతి దేవి, లక్ష్మీదేవి , మహాకాళి... చండీ రూపాన్ని ధరించి రాక్షసులను సహరించడం జరిగిందన్న విషయాలను వేదపండితులు సాయి శర్మ వివరించారు.

చండికా మంత్రం ఇదే

ఓం ఐం హ్రీం క్లీం చాముణ్డాయై విచ్చే

శ్రీ హ్రీం క్లీం గ్లౌన్ గన్ గణపతయే వర వరద్ సర్వజనం మే వష్మానాయ స్వాహా

ఓం హ్రీం శ్రీం శ్రీం శ్రీం శ్రీం వరః-ముఖాయ దుః-స్థాన్-శూల్-వేతలాయ క్రీం శ్రీం స్వాహా

ఐం హ్రీం శ్రీం క్లీం చాముణ్డయై విచ్చే

ఈ మంత్రాన్ని పఠించడం ద్వారా దుర్గామాత అనుగ్రహం, ఆరోగ్యం పొందుతారని పండితులు తెలిపారు.

వైభవంగా హోమాలు..

అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా వేద పండితులు సాయి శర్మ వేదమంత్రోచ్చరణల మధ్య హెూమాలు నిర్వహించారు. ఉభయ దారులుగా రాయచోటి మండలం దూల్లవారిపల్లె కు చెందిన ఉపాధ్యాయుడు వెంకట్రామయ్య దంపతులు వ్యవహరించారు.

విద్యుత్ సబ్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్ఈ రమణ

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: సంబేపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఉమ్మడి జిల్లాల ఎస్సీ రమణ గురువారం తనిఖీ చేశారు. అక్కడ పనిచేస్తున్న విద్యుత్ సిబ్బందితో మాట్లాడారు. రైతులకు అందించే విద్యుత్తులో ఎటువంటి కోతలు లేకుండా సక్రమంగా రైతులకు ఇవ్వవలసిన విద్యుత్తును సరఫరా చేయాలన్నారు. విద్యుత్ సిబ్బంది లైన్ల మరమ్మత్తులు చేసే సమయంలో అన్ని జాగ్రత్తలు తీసుకున్న తర్వాతే లైన్ల రిపేర్ చేయాలని సూచించారు. ఇంటి కరెంట్ బిల్లులు, ప్రభుత్వ కార్యాలయాల పాత బకాయిలు లేకుండా ఎప్పటికప్పుడు చెల్లించేలా సిబ్బంది చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ చంద్రశేఖర్ రెడ్డి ,ఏ ఈ రాజేష్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప మహాపాదయాత్రకు విశేష స్పందన

విశాలాంధ్ర-పీలేరు: షెడ్యూల్ కులాల వర్గీకరణ సాధన లక్ష్యంలో భాగంగా అలంపూర్ నుండి హైదరాబాదుకు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ చేపట్టిన మాదిగల విశ్వరూప మహాపాదయాత్రకు సంఘీభావంగా యంఎస్.పీ పీలేరు నియోజకవర్గం ఇన్చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో పీలేరు నియోజకవర్గ పరిధిలో బుధవారం నిర్వహించిన సంఘీభావ యాత్రకు ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా ఇన్చార్జి కేఎస్ రాజు మాదిగ, ఎం ఆర్ పి ఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వై రవీంద్ర మాదిగలు హాజర య్యారు. వీరితోపాటు పీలేరు నియోజకవర్గం ఎం ఆర్ పి ఎస్ కో ఇన్చార్జ్ అమరాల వెంకటరమణ, సీనియర్ నాయకులు ఎం ఎస్ పి వాల్మీకిపురం మండలం కన్వీనర్ ముల్లంగి రెడ్డప్ప మాదిగ, సీనియర్ నాయకులు ముల్లంగి గురవయ్య, ఈ పూరి వెంకటరమణ, దండు రమణ, ఎం ఇ ఎఫ్ నాయకులు సంగీతం రవీశ్వర మాదిగ లు హాజరైనారు.ఈ సంఘీభావ యాత్ర మొట్టమొదటిగా కె.వి పల్లి మండలం వగళ్ల పంచాయతీ కొండ కిందపల్లి హరిజనవాడ లో ప్రారంభం కాగా పీలేరు నియోజకవర్గం యువసేన అధ్యక్షులు ముస్టూరి విశ్వనాథ మాదిగ, కె.వి పల్లి ఎం ఆర్ పి ఎస్ మాజీ మండల అధ్యక్షులుఆదినారాయణ(యువరాజ్) ఆధ్వర్యంలో ఆ గ్రామానికి వచ్చిన ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి నాయకులకు బాజా భజంత్రీల మధ్య మంగళహారతులతో స్వాగతం పలికి సంఘీభావ యాత్ర నిర్వహించారు.అదేవిధంగా మూల హరిజనవాడలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగళ్ల శ్రీనివాసులు, బేతపూరి వెంకటరమణ, వంగళ్ల వెంకటరమణ ఆధ్వర్యంలో గ్రామ శివారుల నుండి సంఘీభావ యాత్రకు వచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులకు దప్పు వాయిద్యాలతో , మంగళ హారతులతో స్వాగతం పలికారు

ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి మహాజననేత మందకృష్ణ మాదిగ నిర్వహిస్తున్న పాదయాత్ర గురించి తెలుపుతూ మాదిగఉప కులాలకు సంపూర్ణత న్యాయం జరగాలంటే ఏబిసిడి వర్గీకరణ ఒక్కటే మార్గమని అదిసాధించాలంటే నవంబర్ 7వ తేదీన హైదరాబాదు లో జరగబోవు మాదిగల విశ్వరూప మహాసభకు 20 నుంచి 30 లక్షల జన సమీకరణతో సభ ఏర్పాటు చేయాలని అన్నగారు సూచించడం జరిగింది అందులో భాగంగా గ్రామస్థాయి నుండి మొదలెట్టుకుంటే జిల్లాస్థాయి వరకు విశ్వరూప మహాసభకు తరలించాలని తెలియజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గంలోని పీలేరు, వాల్మీకిపురం, కేవీ పల్లి మండలాల ఎం ఆర్ పి ఎస్.ఎం.ఎస్.పి ఎంఈఎఫ్ నాయకులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు నాగేశ్వర రావు, ఎం ఎస్ ఎఫ్ కె.వి పల్లి మండల కన్వీనర్ దొడ్డి వెంకటా చలపతి, పీలేరు ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జి చరణ్ కుమార్, సీనియర్ నాయకులు రమణ, నాగరాజా, భాస్కర, యువనాయకులు అన్నవరం, రాజశేఖర్, కొండ కింద పల్లి గ్రామస్తులు రాంబాబు, సుధాకర్, ఈశ్వరయ్య, వెంకటేష్, రామయ్య, బాలకృష్ణ, భాస్కర, దేవరాజులు, అరుణ, చంగమ్మ, అనసూయ, పావని, మూల హరిజనవాడ సీనియర్ నాయకులు వంగళ్ల వెంకటరమణ, బేతపూడి వెంకటరమణ, కృష్ణయ్య, ఎం ఆర్ పి ఎస్ యువ నాయకులు రాజేష్, ప్రణీత్, బి దయాకర రెడ్డప్ప మదన వెంకటరమణా సరోజ రాధ నాగరాణి, సాల, యశోద తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి స్టాల్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో అంగన్వాడి సేవల స్టాల్ లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీష పి ఎస్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లాలో జరుగుతున్న జగ నన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో భాగంగా జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి సేవల స్టాల్ లను ఏర్పాటు చేస్తు న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పి ఎస్ మాట్లాడుతూ అంగ న్వాడి సేవల స్టాల్ లను సద్వినియోగం చేసుకోవాలని, గర్భిణులకు, బాలిం తలకు మరియు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 5 సం. ల లోపు చిన్నారులు పౌష్టికాహారం ప్రాధాన్యతను గుర్తించి, ఆరోగ్యంగా ఉండాలన్నారు. జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సతికారిత అధికారిణి ధనలక్ష్మి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న 11 ఐ సి డి యస్ ప్రాజెక్టులు మదనపల్లి, తంబళ్లపల్లి, బి. కొత్తకోట, వాల్మీకిపురం, పీలేరు, లక్కిరెడ్డిపల్లి, రాయచోటి, టి. సుండుపల్లి, రాజంపేట, చిట్వేలు మరియు రైల్వే కోడూరు పరిధి లో గల 2275 అంగన్వాడి కేంద్రములు మరియు సచివాలయాలు సం యుక్తముగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చడం జరుగుతోందన్నారు. ఇప్పటివరకు... అన్ని సచివాలయాల నందు జరిపిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అనూహ్యస్పందన లభిం చిందని, ఐసీడీఎస్ శాఖ వారిచే ప్రతి సచివాలయ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు,బాలింతలకు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 5 సం. ల లోపు చిన్నారులకు, మరీ ముఖ్యంగా పోషణ లేమి తో ఉన్న పిల్లల కు ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్నామన్నారు. అంగన్వాడీ కేంద్రములలో ఇచ్చే సరుకులు అన్నీ కూడా ఆ గర్భవతి, బాలింత పిల్లలకు తినాలని సూచనలు కూడా ఇస్తున్నామన్నారు. పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, వాటితో ఉండే పోషక విలువల గురించి తల్లులకు చెప్పడం జరుగుతున్నదని, పౌష్టిక విలువలు కోల్పో కుండా వండే పద్ధతులు కూడా తల్లులకు తెలియజేస్తున్నామని, 6 నెలలు పూర్తయిన పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం జరిపి తల్లులకు తగిన సలహాలు ఇస్తూ, పిల్లలకు వైవిధ్య భరి తమైన ఆహారాన్ని ఇవ్వాలని చెప్పడం జరుగుతోందన్నారు. తద్వారా పిల్లలు పోషణ లేమికి గురికాకుండా ఉంటారన్నారు. గర్భవతి అని తెలియగానే ఆమెను అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేసుకొని, ఆమెను వైద్యుడికి రెఫర్ చేస్తూ... చెకప్ లు నిర్వహించి, ఆర్ సి హెచ్-ఐడి ఇవ్వగానే , ఆన్లైన్ చేసి, ఆమె ను అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేసుకొని పౌష్టికాహారం , ఐరన్, క్యాల్షియం టాబ్లెట్లు ఇంటికే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా...గర్భవతి అని తెలియగానే... గర్భవతి ఆహ్వాన కార్యక్రమం ద్వారా నమోదు చేసుకొని, ఆరోగ్య శాఖ వారి సాయంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన వారికి రెఫరల్ కూడా చేస్తున్నామన్నారు. రక్తహీనత, పౌష్టికాహార లోపముతో బాధపడుతున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, తద్వారా రక్త హీనతను పూర్తిగా నివారించగలుగుచున్నామన్నారు.